



# విజయభాను






విశాఖపట్నం, శుక్రవారం 20-03-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 166 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### కరోనా మహమ్మారిని నియంత్రించేందుకు

## జాగ్రత్తలు అవసరం

- గ్రూపు కార్యక్రమాలకు స్వస్తిపలకండి
- వ్యక్తిగత పరిశుభ్రత అవసరం
- జాతినుద్దేశించి ప్రసంగించిన మోదీ



న్యూఢిల్లీ: కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య దేశంలో క్రమక్రమంగా పెరుగుతోంది. ఇప్పటికే ఇండియాలో ఆ కేసుల సంఖ్య 151కి చేరుకున్నది. నోవెల్ కరోనా వైరస్ ప్రబలుతున్న నేపథ్యంలో ప్రధాని మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. కరోనా వ్యాప్తి నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆ వైరస్‌ను ఎలా ఎదుర్కోవాలన్న అంశాలను మోదీ దేశ ప్రజలతో పంచుకున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం తరువాయి 2లో..

### భయాన్ని కాదు..

## ధైర్యాన్ని నింపండి

- సినిమా థియేటర్లు, మాల్స్, స్విమ్మింగ్ పూల్స్, జిమ్ సెంటర్లు, ఇండోర్ అమ్యూజ్‌మెంట్ పార్కులు మూసివేయాలి
- జాతరలు మానుకుంటే మంచిది
- తక్కువ మందితో ఫంక్షన్లు జరుపుకోవాలి
- అత్యున్నత స్థాయి సమావేశంలో సీఎం నిర్ణయం



అమరావతి : కరోనావైరస్ (కోవిడ్-19) నివారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటికే విద్యాసంస్థలకు బంద్ ప్రకటించిన ప్రభుత్వం.. తాజాగా సినిమా థియేటర్లు, మాల్స్, స్విమ్మింగ్ పూల్స్, జిమ్ సెంటర్లు, ఇండోర్ అమ్యూజ్‌మెంట్ పార్కులు మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. పెద్ద దేవాలయాల్లో నిత్య కైంకర్యాలు కొనసాగిస్తూ దర్శనాలు నిలిపేయాలని నిర్ణయం తీసుకుంది. కరోనాపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నిర్వహించిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ నిర్ణయాలు తీసున్నారు.

అలాగే వైద్యం పరంగా తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులైన వైద్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ప్రజల్లో ధైర్యాన్ని నింపాలి కానీ.. భయాన్ని కాదని ఈ సందర్భంగా సీఎం జగన్ అధికారులకు సూచించారు. పెద్ద సంఖ్యలో గుమిగూడే జాతరలు మానుకుంటే మంచిదని, శుభకార్యాలు వీలైనంత తక్కువ మందితో నిర్వహించాలని కోరారు. ప్రజా తరువాయి 2లో..

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 'వర్క్ ఫ్రం హోం'

**కొన్ని శాఖల్లో వారం విడిచి వారం పని .. నేటినుంచే పనివేళలు ఏప్రిల్ 4 వరకూ ఉద్యోగవేళల్లో మార్పు**

*న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కరోనా వైరస్ విలయ తాండవం చేస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-బి, గ్రూప్-సి వర్గాల ఉద్యోగుల్లో సగం మంది ఇంటి నుంచే విధులు నిర్వర్తించాలని సూచించింది. ఇదే వర్గంలోని మిగతా 50 శాతం మంది ఉద్యోగులను మూడు భాగాలుగా విభజించి, నిర్ణీత సమయాల్లో వచ్చి వెళ్లేలా నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా వారం విడిచి వారం విధులకు హాజరు కావాలని కార్యాచరణ సూచించింది. ఈ పనివేళలు శుక్రవారం నుంచే వర్తిస్తాయని, ఏప్రిల్ నాలుగో తేదీ వరకు ఉంటాయి*



విశాఖపట్నం: కరోనా వైరస్‌పై ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అలాగని నిర్లక్ష్యం కూడా వద్దని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటుందని

### ఆందోళన వద్దు..


## నిర్లక్ష్యంవహించకండి

- ప్రభుత్వం అన్ని ముందు జాగ్రత చర్యలు తీసుకుంటున్నది
- అన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో స్క్రీనింగ్ మిషన్లు ఉండాలి
- గుంపులుగా గుమిగూడి ఉండరాదు
- విదేశాలనుండి వచ్చిన వారికి గృహనిర్బంధం తప్పనిసరి
- పెళ్లిళ్లు, పండగలను ఇళ్ల వద్దనే చేసుకోవాలి
- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

చెప్పారు. విశాఖపట్నంలో కరోనా కేసు ఒక్కటీ నమోదు కాలేదని, ఎవరూ ఏ విధమైన భయాందోళనలు చెందాల్సిన తరువాయి 2లో..

## రాజ్యాంగబద్ధమైన వ్యక్తిపై దుర్భాషలాడడం తగదు

### టీడీపీ అధినేత చంద్రబాబు



అమరావతి: రాజ్యాంగబద్ధమైన ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్‌ను ఇష్టమొచ్చినట్లు దుర్భాషలాడడం వైకాపా నేతలకు తగదని టీడీపీ అధినేత చంద్రబాబు దుయ్యబట్టారు. రమేష్‌కుమార్ రాసిన లేఖపై విచారణ జరిపించాలనడం దారుణమన్నారు. నీరజ్‌కుమార్ గూడపాటి అనే వ్యక్తి సమాచార హక్కు చట్టం కింద పిటిషన్ పెట్టారని, దానికి హోంశాఖ సమాధానం ఇచ్చిందని తెలిపారు. ఈసీ రమేష్‌కుమార్ రాసిన లేఖ హోంశాఖ పరిధిలో ఉందని, వారు సమాధానం ఇస్తారని అతనికి సమాధానం వచ్చిందని చెప్పారు. లేఖ రాయడం వాస్తవం కాకపోతే రమేష్‌కుమార్ మాట్లాడుతారు కదా? అని ఆయన ప్రశ్నించారు. తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని ఈసీ లేఖ రాశారని తెలిపారు. కడపలో 79 శాతం ఎంపీటీసీలు, 76శాతం జెడ్పీటీసీలు ఏకగ్రీవమయ్యాయని చంద్రబాబు పేర్కొన్నారు. వాళ్ల రాజకీయ చదరంగం కోసం తన కుటుంబ సభ్యుల్ని బెదిరిస్తున్నారని, రమేష్ కుమార్ లేఖలో పేర్కొన్నారని చంద్రబాబు చెప్పారు.

## ఎన్నికల వాయిదా చంద్రబాబు గారడీ

- కరోనా పేరుతో ఎన్నికలు వాయిదా వేయడం దారుణం
- వేల కోట్ల కేంద్ర నిధులు నష్టపోతున్నాం
- మాజీ మంత్రి అయ్యన్న మాటలు ప్రజలు అసహ్యించుకుంటున్నారు
- బండారు తండ్రీకొడుకులు పెందుర్తిలో తిరిగే అర్హత కోల్పోయారు
- టీడీపీ వ్యవహార శైలిపై ధ్వజమెత్తిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం



విశాఖ సిటీ : ఈ నెలలో రాష్ట్ర స్థాయిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సంస్థాగత స్థానిక ఎన్నికలు వాయిదా పడడంలో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో ఎన్నికల కమిషనర్ రమేష్ కుమార్ ముఖ్యపాత్ర పోషిస్తూ రాజకీయ గారడీ చేశారని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం తీవ్ర విమర్శలతో తీవ్ర విమర్శలతో టీడీపీ వ్యవహార శైలిపై ధ్వజమెత్తారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రొంగలి జగన్నాధం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు నీతి, నిబద్ధతతో పారదర్శకంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. అన్ని పార్టీల ఏకాభిప్రాయంతోనే ఎన్నికల నోటిఫికేషన్ కూడా విడుదలై ఎన్నికల కోడ్ కూడా అమలు జరిగింది. వినూత్నంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు సైతం సీఎం జగన్ మోహన్‌రెడ్డి సారథ్యంలో పని చేసేందుకు వైకాపాలో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఏకగ్రీవం అవుతున్న విషయాన్ని జీర్ణించుకోలేని చంద్రబాబు నాయుడు తన కులానికి చెందిన ఈసీ రమేష్ కుమార్‌ను రంగంలోకి దించి ఎన్నికలు జరగకుండా ఉండేందుకు కుట్రలు పన్నారని, ఇందులో భాగంగానే తరువాయి 2లో..




# చెరకు రైతులు సమస్యలు పట్టని ప్రభుత్వం

**-సంక్షోభంలో షుగర్ ఫ్యాక్టరీలు**
**- గతఎడాది పేమెంట్లు సకాలంలో చెల్లించాలి**
**-అప్పులు ఊబిలో రైతులు**
**- చెరుకు రైతులను ఆదుకోవాలి అంటూ సిపిఎం డిమాండ్**




దేవరాపల్లి : పెండింగ్లో ఉన్న చెరుకు రైతులకు బకాయిలు వెంటనే చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి సిహెచ్. రాజు మాట్లాడుతూ,

జిల్లా లోని చెరుకు రైతులు అప్పులు ఊబిలో చిక్కుకొని కొట్టి మిట్టులాడుతున్నారని వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి మద్దతు ధరలేక ఫ్యాక్టరీ యాజమాన్యాలు బిల్లులు చెల్లించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై రాష్ట్ర ద్రుష్టి కి ప్రజాసంఘాలు ఫ్యాక్టరీ యాజమాన్యాలు ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకోనివెళ్ళటంతో ఎన్ సిడీసీ నుండి 100 కోట్లు రుణసౌకర్యం కలిపించి ఆదుకుంటామనిరైతులు కు భకాయిలు చెల్లిస్తామని జివోనెంబరు 2 నుతీసుకువచ్చి జనవరి లోనే రైతులు భకాయిలు చేల్లిస్తామని ఆదికార పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రకటనులు చేసారని తెలిపారు. కాని నేటికీ ఒక్కరూపాయి కూడా విడుదల చేయలేదని అన్నారు. అధికార పార్టీ కి అప్పులు ఊబిలో కూరుకుపోయిన రైతులు ను ఆదుకోవాలని శ్రద్ధ లేదని రైతు భరోసా లాంటి చీరుపథకాలు తో రైతులు నోరు మూయించడానికే ప్రయత్నం చేస్తోందని రైతులు ను ఆదుకోవాలని ఆలోచన కరువైయింది అన్నారు. 2018 -19 బకాయిలు చెల్లింపుభకాయిలు రైతులుచెల్లించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గోవాడ షుగర్ ప్యాక్టరీలాంటివి పంచదారను తాకాట్టు పెట్టి కొంతమేరకు రైతులు అప్పులు తీర్చిన అది కంటితుడుపు చర్యగానే ఉందిని మన విశాఖజిల్లాలో ని లక్ష ఎక్టార్లులలో పైబడి రైతులు చెరుకు సాగుచేస్తున్నట్లు ప్రభుత్వం లెక్కలు చేబుతున్నాయని ఇదేపరిస్తితి కోనసాగితే చెరుకు రైతులకు సంక్షోభం తప్పదని అన్నారు. ఇప్పటికే ఏ పంటపండించిన మద్దతు ధరలేక సంక్షోభం లో ఉన్నరైతంగానికి సహకార ప్యాక్టరిలు పైనే అదారపడి చెరకు పండిస్తున్నారని ప్రభుత్వం సహకారం అందక ఫ్యాక్టరీ లు మూతపడితే చెరుకు పండిస్తున్న ఈలక్ష ఎక్టర్లుల్లో రైతులు ఎ పంటలు పండిస్తారు.. దానికి మార్కెట్ సౌకర్యం ఎక్కడ ఉంది. అన్నది నేటి ప్రశ్న అని అన్నారు. ఎంతమంది పాలకులు వచ్చిన సహకార రంగాన్ని సంక్షోభం నుండి బైటకు తీసుకు వచ్చే ప్రయత్నం చేయటంలేదు. ఏన్నికలు వచ్చనప్పుడు మాత్రం ప్యాకేజీ లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. జిల్లా లోని ఇప్పటికే తుమ్మపాల చెరుకుప్యాక్టరీ చావుబ్రతుకుల్లో కోట్టి మిట్టులాడుతుంటే, తాండవ, ఏటికోప్పాక, గోవాడ, అప్పులు ఊబిలో చిక్కుకొని ఉన్నాయని అన్నారు. వెంటనే ప్రభుత్వంస్పందించి ,చెరుకు రైతుభకాయిలు చెల్లించి జిల్లా లోని సంక్షోభం లో ఉన్న సహకార షూగర్ ప్యాక్టరీలును ఆదుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జె. సన్నిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయ దోషులకు 27న ఉరి

న్యూఢిల్లీ : నిర్భయ దోషులకు శుక్రవారం ఉరి అమలు కానుంది. ముందు ప్రకటించిన సమయం ప్రకారం నలుగురు దోషులకు 27న ఉదయం 5:30 గంటలకు తీహార్ జైల్లో ఉరిశిక్ష అమలు చేయనున్నారు. ఉరిశిక్ష అమలుపై స్టే ఇవ్వాలని దోషులు దాఖలు చేసిన పిటిషన్ను ఢిల్లీ పటియాలా కోర్టు కొట్టివేసింది. రాష్ట్రపతి క్షమాభిక్ష పిటిషన్ను తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ అక్షయ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. మరణ శిక్షను జీవిత ఖైదుగా కుదించాలని పవన్ గుప్తా పెట్టుకున్న క్యురేటివ్ పిటిషన్ను కూడా కోర్టు కొట్టివేసింది. ఈ నలుగురు దోషులు ఇప్పటికే న్యాయపరంగా ఉన్న అన్ని అవకాశాలను వినియోగించుకున్నారు.

నిర్భయ కేసు దోషులన్ని శుక్రవారం ఉరి తీయనున్న నేపథ్యంలో ఉరితీతకు సంబంధించిన ముందస్తు డమ్మీ రిహార్సల్ను తీహార్ జైల్లో తలారి పవన్ జల్లాద్ బుధవారం నిర్వహించిన సంగతి తెలిసిందే. దోషుల్ని ఉరి తీసేందుకు వాడే మనీలా తాళ్లను రిహార్సల్లో భాగంగా జల్లాద్ పరీక్షించినట్టు జైలు అధికారులు పేర్కొన్నారు. ఒకే కేసులో నలుగురు దోషుల్ని ఒకేసారి ఉరి తీయడం తీహార్ జైలు చరిత్రలోనే తొలిసారని అధికారులు తెలిపారు. కాగా తన తాతయ్య కూడా ఇది వరకు పలువురు దోషుల్ని ఉరి తీసినట్టు జల్లాద్ గతంలో పేర్కొన్నాడు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య కేసు దోషులు సత్వంత్ సింగ్, కెహార్ సింగ్తో పాటు పేరు మోసిన నేరస్థులు బిల్లా, రంగాను తన తాతయ్యే ఉరి తీసినట్టు వెల్లడించాడు.

## శ్రీవారి మెట్టు, అలిపిరి నడక మార్గాల మూసివేత

**శ్రీవారికి జరిగే ఏకాంత సేవలు యథాతథం**

తిరుపతి : కరోనా వైరస్ విజృంభిస్తున్న వేళ.. తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలలో భక్తుల దర్శనాలు నిలిపివేయాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే అలిపిరి టోల్ గేట్ను టీటీడీ అధికారులు మూసివేశారు. భక్తుల వాహనాలు తిరుమల కొండపైకి వెళ్లకుండా అడ్డుకున్నారు. అలాగే శ్రీవారి మెట్టు, అలిపిరి నడకమార్గాలను కూడా టీటీడీ అధికారులు మూసివేశారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి శ్రీవారి దర్శనాలను నిలిపివేయనున్నారు. అయితే శ్రీవారికి జరిగే ఏకాంత సేవలను అర్చకులు యథాతథంగా నిర్వహించనున్నారు.

## శ్రీ దుర్గలమ్మ గుడి లోని హుండీ చోరీ

*సుమారు లక్ష రూపాయల నగదు, 50 వేల విలువచేసే 4 స్టీల్ హుండీలు అపహరణ*



సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక శ్రీ దుర్గమ్మ గుడి లోని హుండీలు గుర్తుతెలియని వ్యక్తులు అపహరణ చేశారు వివరాలు ఇలా ఉన్నాయి ఆలయ అర్చకులు రేజటి చంద్రశేఖర శర్మ పంతులు ప్రతి రోజులాగే బుధవారం రాత్రి తొమ్మిది గంటలకి పూజ పూర్తి చేసుకుని నాలుగు స్టీల్ హుండీలు గర్భగుడిలో పెట్టి తలుపులు వేసి ఇంటికి వెళ్లి మరలా గురువారం ఉదయం 6:30 కి గుడి తలుపులు తీయడానికి వచ్చేసరికి తాళం కప్ప పగలగొట్టి తలుపులు తీసి ఉన్నాయి గుడి లోపల ఉన్న 4 హుండీలు కనిపించకపోవడంతో ఆలయ కమిటీ వారికి విషయం తెలియజేసి చుట్టుపక్కల వెతికి చుశారు , 50 వేల రూపాయలు విలువచేసే మూడు స్టీల్ హుండీలు ఒక మైల్డహుండి, సుమారు లక్ష రూపాయల నగదు గుర్తుతెలియని వ్యక్తులు అపహరణ చేశారని పోలీస్ స్టేషన్కి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

# షెడ్యూల్ ప్రకారమే ఇంటర్, టెన్త్ పరీక్షలు

**విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్**




అమరావతి: రాష్ట్రంలో ఇంటర్, 10వ తరగతి పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కరోనా వైరస్ నియంత్రణలో భాగంగా ఈ నెల 31 వరకూ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఏపీలోని అన్ని పాఠశాలలు, కళాశాలు, విశ్వవిద్యాలయాలు, కోచింగ్ సెంటర్లకు సెలవులు ప్రకటించామన్నారు.

**నేటి నుంచి ఏపీలో విద్యాసంస్థలకు సెలవులు**

కాగా విద్యాశాఖ పరిధిలోకి వచ్చే ప్రైవేటు యూనివర్శిటీలు, డిమ్డ్ యునివర్శిటీలతో పాటు కోచింగ్ సెంటర్లు ప్రభుత్వ ఉత్తర్వులను పాటించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకవేళ అవసరమనుకుంటే విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా క్లాస్లు తీసుకునే అనుమతి ఉన్నట్లు తెలిపారు. ఇక షెడ్యూల్ ప్రకారమే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు జరుగుతాయన్నారు. జలుబు, దగ్గు ఉన్న విద్యార్థులకు ప్రత్యేక రూంల్లో పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. హాస్టల్ విద్యార్థులను దగ్గరుండి ఆర్టీసి అధికారులతో మాట్లాడి వారిని బస్సుల్లో ఇళ్లకు చేరుస్తామని మంత్రి పేర్కొన్నారు.

# కోవిడ్-19 (కరోనా) వైరస్ నియంత్రణకు జివిఎంసి చేపట్టిన చర్యలు




విశాఖపట్నం : ప్రపంచవ్యాప్తంగా గడగడలాడిస్తున్న కోవిడ్- 19 (కరోనా) వైరస్ జివిఎంసి పరిధిలో విస్తరించకుండా ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో కార్పోరేషన్ పలు చర్యలు చేపట్టిందని. జివిఎంసి కమిషనర్ పి.కోటేశ్వరరావు పత్రికాప్రకటనలో తెలిపారు. వైరస్ వ్యాప్తి లేకుండా కట్టు దిట్టమైన చర్యలు చేపడతున్నామని జివిఎంసి పరిధిలోగల ప్రధాన కూడళ్ళు ఆర్టిసి కాంప్లెక్స్, ద్వారకానగర్, రైల్వేస్టేషన్, బీచ్రోడ్డు, విమానాశ్రయం, ఎన్ఏడి జంక్షన్, మద్దిలపాలెం బస్స్టేషన్ మొదలగు ప్రాంతాలలో “హెల్ప్డెస్క్” లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

బయోమెట్రిక్ హాజరు విధానాన్ని, అన్ని జోన్లలోగల సిబ్బందికి మరియు ప్రధాన కార్యాలయంలో గల సిబ్బంది మరియు అధికారులకు రద్దు చేసామని చెప్పారు. ప్రభుత్వం నుండి వచ్చిన విమానయాన ప్రయాణికులు జాబితా ప్రకారంగా జివిఎంసి పరిధిలో463 మందిని పరిశీలనలో ఉంచామని, ఎటువంటి పాజిటివ్ కేసులు లేవని, ఎవరైనా అనుమానిత ప్రయాణికుల కంప్లెంట్ చేస్తే వారిని ఛాతి హాస్పిటలక్కు పంపుటకు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. అనుమానితుల గృహముల వద్ద సూక్ష్మ పరిధిలో పారిశుధ్య పనిని విస్తరిస్తున్నా మన్నారు. జివిఎంసి పరిధిలో బీచ్ రోడ్డులో నడుపుచున్న స్విమ్మింగు పూల్ను మూసివేసామని, వి.ఎమ్.ఆర్.డి.ఏ సెంట్రల్ పార్కు వద్ద గల రాత్రి పుడ్ కోర్డును నడుపకుండా చర్యలు చేపట్టాయన్నారు. జెసిఐ వంటి స్వచ్ఛంద సంస్థలు, ఆంధ్రా యూనివర్సిటీ విద్యార్ధులు మొదలగు వారి సహాయంతో విశాఖలో పలు విద్యాసంస్థల్లో చదువుతున్న విదేశీ విద్యార్థులను గుర్తించి, వారికి పరీక్షలు నిర్వహించి, వ్యాధిపై అవగాహన కల్పించామన్నారు.

మహిళా గ్రూపులు, జాతీయసేవాదళం (ఎన్ఎస్ఎస్), వార్డు వాలంటీర్లు, వార్డు కార్య దర్శుల సహకారంతో వ్యాధిపై అవగాహన కార్య క్రమాలు చేపడతున్నామన్నారు. జివిఎంసి పరిధిలోని ప్రజలకు కమిషనరు గారు విజ్ఞప్తి చేస్తూ, వ్యాధిపై ఎటువంటి భయాందోళనలు పెట్టుకోరాదని, వ్యాధి ప్రబలకుండా ప్రజలు చిన్న చిన్న చిట్కాలు అలవర్చుకోవాలని, తుమ్మే టప్పుడు ముక్కుకు గుడ్డగాని, రుమాలు గాని, అడ్డంగా పెట్టుకోవాలని, చేతులు పలుమార్లు శుభ్రంగా సబ్బుతో కడుకోవాలని, రద్దీ ప్రదేశంలో సంచరించరాదని, వేడినీటిని, వేడి పదార్థాలను స్వీకరించాలని, మనిషితో మాట్లాడేటప్పుడు ఒక మీటరు దూరంలో ఉండాలని, సూర్యరశ్మిని గ్రహించాలని, వ్యక్తులు కరచాలనం చేయడం, హత్తుకుపోవడం వంటివి చేయరాదని, స్వతహాగా మెడికల్ ట్రీట్మెంటు చేసుకోరాదని, డాక్టర్ల అనుమతి లేనిదే ఎటువంటి యాంటీ బయోటెక్స్ వాడరాదని, దగ్గు, జ్వరం, జలుబు తీవ్రంగా ఉంటే నోటి మాస్కలను ధరించడం మరియు విమ్స్, కెజిహెచ్, ఛాతి హాస్పిటల్స్ వాటి వంటిలో తనిఖీ చేయించుకోవాలని కోరారు.



**మొదటి పేజీ తరువాయి**

## భయాన్ని కాదు.. ధైర్యాన్ని నింపండి

రవాణాలో ఉన్న వాహనాలు శుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ మందిని బస్సులో ఎక్కించుకోవద్దని సూచించారు. మార్చి 31 వరకు ఈ నిర్ణయాలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

**వీలైతే పెళ్లిళ్లు వాయిదా వేసుకోండి**
**రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి ఆళ్ల నాని**

కరోనా వ్యాప్తి నిరోధక చర్యలతో రాష్ట్రంలో వైరస్ వ్యాప్తి తక్కువగా ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి ఆళ్ల నాని అన్నారు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు సినిమా హాల్స్, మాల్స్, టెంపుల్స్, మసీదులను ఈ నెల 31వరకు మూసేస్తున్నాం అని వెల్లడించారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులు యథాతథంగా ఉంటాయన్నారు. భక్తులు జాగ్రత్తలు తీసుకుని ఎక్కువ మంది రద్దీ లేకుండా చూసుకోవాలని సూచించారు. వీలైతే పెళ్లిళ్లు వాయిదా వేసుకోవాలని కోరారు. తప్పనిసరి అయితే తక్కువ మందితో ఫంక్షన్లు జరుపుకోవాలన్నారు.

## కరోనా మహమ్మారిని నియంత్రించేందుకు జాగ్రత్తలు అవసరం

పేర్కొన్నది. మొదటి, రెండో ప్రపంచ యుద్ధ సమయంలో కూడా ఇన్ని దేశాలు ప్రభావితం కాలేదని, కానీ నేడు కరోనా వైరస్తో మాత్రం ప్రపంచ దేశాలన్నింటినీ సంకట స్థితిలోకి నెట్టేసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రకృతి విపత్తులు ఏర్పడిన సందర్భంలో కొన్ని ప్రాంతాలే ప్రభావితం చెందుతాయి కానీ, కరోనాతో మాత్రం ప్రపంచ దేశాలన్నీ కూడా తీవ్ర ప్రభావానికి లోనయ్యాయని అన్నారు. దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ జడలు విప్పడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ప్రజలంతా కలిసి కరోనాపై ఉమ్మడిగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కరోనాను ఇకపై తేలిగ్గా తీసుకోలేదని, బాధితులను ఐసోలేషన్కు తరలిస్తున్నామని తెలిపారు. కరోనాతో పోరాడటానికి సరైన సంకల్పంతో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలని మోదీ పిలుపునిచ్చారు. స్వయంగా ఆరోగ్యంగా ఉండటం అంటే జగత్తును ఆరోగ్యంగా ఉంచడమేనని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## ఆందోళన వద్దు.. నిర్లక్ష్యంవహించకండి

అవసరం లేదని పేర్కొన్నారు. విమానాశ్రయంలో తనిఖీ బృందాలు ఉన్నాయని, విదేశాలు మరియు స్వదేశీయలను తనిఖీ చేస్తారని తెలిపారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలలో కరోనా గూర్చి ఎనౌన్స్ చేస్తారని చెప్పారు. పర్యాటక ప్రాంతాలులో స్క్రీనింగ్ మిషన్ పెట్టాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. పాడేరు, అనకాపల్లి ప్రాంతాల్లో ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేస్తారని, ఎస్ఇజడ్ అచ్యుతాపురం, గాజువాకలలో స్క్రీనింగ్ మిషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పినట్లు తెలిపారు. వేరే దేశాల నుండి వచ్చే వారిని విమానాశ్రయంలో తప్పనిసరిగా తనిఖీ చేస్తారని పేర్కొన్నారు. విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (విమ్స్)లో క్వారంటైన్డ్ వార్డులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులైన విమ్స్, ఛాతి, మెంటల్, ఇఎన్టి. హాస్పిటల్స్ లో క్వారంటైన్డ్ వార్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైతే ప్రైవేట్ హాస్పిటల్స్ కూడా గీతం, గాయిత్రి మెడికల్ కళాశాలల్లో క్వారంటైన్డ్ వార్డులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మరిన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ను వినియోగించనున్నట్లు ఆయన వివరించారు. ఆర్.టి.పి.సి. మిషన్ కోసం ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లలో స్క్రీనింగ్ మిషన్లు ఉండాలని చెప్పారు. గ్రూపు మీటింగులు పెట్టకూడదని, పెళ్లిళ్లు, పండగలను ఇళ్ల వద్దనే చేసుకోవాలని ఆయన కోరారు. కరోనాపై ఎప్పటికప్పుడు అనౌన్స్ చేస్తారని చెప్పారు. కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ బుధవారం విదేశాల నుండి విశాఖపట్నం చేరుకున్న వారికి హెూం క్వారంటైన్కు పంపడమైనదని, చైనా, ఇరాన్, ఇటలీ, తదితర 10 రిస్క్ దేశాల నుండి ఎవరైనా వచ్చినా అలాంటి వారిని తనిఖీ చేసి కరోనా లక్షణాలు లేకపోతే 15 రోజులు హెూం క్వారంటైన్ లోనే ఉంచనున్నట్లు ఆయన వివరించారు. బుధవారం వచ్చిన వారిలో తెలుగు వారు కూడా ఉన్నారని, ఎక్కువ మంద ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నట్లు ఆయన తెలిపారు. విశాఖపట్నంలో ఇప్పటి వరకు ఆరుగురు అనుమానితులు చికిత్స పొందుతున్నారని, వారి నుండి శ్యాంపిల్స్ సేకరించడమైనదని ఆ రిపోర్టులు రావలసి ఉందని పేర్కొన్నారు. అనంతరం కరోనా రాకుండా ముందు జాగ్రత్త చర్యలపై అవగాహన, ప్రచార పత్రాలను ఆవిష్కరిచారు. ఈ సమావేశంలో విఎంఆర్డిఎ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు, నగర పోలీసు కమీషనర్ రాజీవ్ కుమార్ మీనా, జివిఎంసి ఇన్ చార్జి కమీషనర్ కోటీశ్వరరావు, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, పెట్ల ఉమా శంకర్ గణేష్, డిఎంహెచ్ఓ తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## షేక్ హ్యాండ్ ఇవ్వొద్దు.. నమస్కారం సాంప్రదాయం

నమస్కారం.. యావత్ ప్రపంచాన్ని భయాందోళనకు గురిచేస్తున్న సమస్య కరోనా వైరస్. అయితే దీని వల్ల మనకేదో అయిపోతుందన్న భయం కానీ.. మనకేం కాదనే నిర్లక్ష్యం కానీ రెండూ పనికి రావు. దీని నుంచి జాగ్రత్తగా ఉంటూ ధైర్యంగా ఎదుర్కొవాల్సిన సమయం ఇది. ఈ ఉధృతం తగ్గే వరకూ జనసమూహానికి దూరంగా ఉండండి అని సూచించారు. అంతేగాక ఇంట్లో ఉండి వ్యక్తిగతంగా కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ క్రమంలో మోచేతి వరకూ వీలైనన్ని సార్లు సబ్బుతో లేదా హ్యాండ్ వాష్లతో కనీసం 20 సెకన్ల పాటు చేతులు కడుక్కోవాలని సూచించారు. తుమ్మినా, దగ్గినా చేతి రుమాలు కానీ టిష్యూ పేపర్ను అడ్డు పెట్టుకోవడం తప్పనిసరి. ఒక్కసారి వాడిన టిష్యూ పేపర్ను మరోసారి వాడకుండా.. మూత ఉన్న చెత్త బుట్టలో వేయడం శ్రేయస్కరం. మీ చేతులను కళ్లకు, ముక్కుకు, నోటికి తగలకుండ జాగ్రత్త వహించండి. బయటకు వెళ్లినప్పుడు మీ దగ్గు, జలుబు ఇతరులకు సోకకుండా ముఖానికి మాస్కులు ధరించండి. ఒకవేళ అలసట, నీరసం జ్వరం ఉంటే వెంటనే డాక్టర్ను సంప్రదించండి. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా చేసే బాధ్యత మనందరి మీద ఉంది. అలాగే ఎవరికీ షేక్ హ్యాండ్ ఇవ్వకుండా మన సాంప్రదాయం ప్రకారం నమస్కారం చెబుదాం అంటూ చెప్పుకొచ్చారు.

కాగా గురువారం ఉదయం 10 గంటల వరకు దేశంలో 168 కరోనా కేసులు నమోదైనట్లు భారత ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ప్రధాని మోదీ సహా.. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలోనే మోదీతోపాటు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం అధికారులతో అత్యున్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.

## ఎన్నికల వాయిదా చంద్రబాబు గారడీ

కరోనా పేరుతో ఎన్నికలు వాయిదా వేయడం చంద్రబాబు కుయుక్తులకు నిదర్శనమని రొంగలి జగన్నాథం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చర్యతో కేంద్రం నుంచి రావలసిన సుమారు 6,200 కోట్ల రూపాయల నిధులు రాష్ట్రానికి రాకుండా చేసి ప్రజా సంక్షేమానికి ఆటంకం కలిగించే విధంగా చర్యలు చేపడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యంగా విశాఖ జిల్లాకు చెందిన మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

మాటలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని, గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పారన్నారు. విశాఖ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి సీఎం జగన్మోహనరెడ్డి విశాఖను రాజధానిగా ప్రకటించడాన్ని వ్యతిరేకించడం దారుణమన్నారు. మైనింగ్, రంగురాళ్లు, గంజాయి వ్యాపారంతో కోట్లు సంపాదించిన ఘనత అయ్యన్నపాత్రుడిదేనని ఆయన అన్నారు. గత అయిదేళ్ళలో నీతి మాలిన పనులు చూసి నీ తమ్ముడు జమీల్ కూడా టీడీపీని వీడి వైసిపీలో చేరాడు. చంద్రబాబు స్థానిక ఎన్నికలలో ఓడిపోతామని ముందే తెలుసు. మండలి వికేంద్రీకరణ బిల్లు: స్థానిక ఎన్నికలు వాయిదాలు వ్యవస్థలు భ్రష్టు పట్టించారు. సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తున్నాం. సంక్షేమ పథకాలు అమలు ను స్వాగతిస్తున్నాం. ఈవీఎం ల ట్యాంపరింగ్ అంటూ సుప్రీంకోర్టు ను ఆనాడు ఆశ్రయించారు. వైసిపీ వారు రాజ్యాంగ బద్ద మైన వ్యక్తులమీద ఆరోపణలు అన్న చంద్రబాబు మోడి,అమిత్ షాలను అడ్డుకోవడం సబుబా అని ప్రశ్నించారు. పెందుర్తి మాజీ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, ఆయన కుమారుడు నియోజకవర్గంలో అక్రమాలు చాలా చేశారని, పెందుర్తిలో ప్రజలు అడ్డుకుంటున్నారన్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ మంత్రి అచ్చెన్నాయుడుని ఇటీవల జరిగిన ఓ సంఘటనలో ప్రజలు ఛీకొట్టారన్నారు. వికేంద్రీకరణపైనా, మూడు రాజదానులు పై మీ అభిప్రాయం తెలపండని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు వాయిదా వేయడం పై వైసిపీ సుప్రీంకోర్టు ని ఆశ్రయించామని, సుప్రీం తీర్పుని క్షుణ్ణంగా చదివితే ఈసీ రమేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేస్తారని తేదీ తెలపకుండా నిర్ణయం తీసుకోకూడదని కోర్టు మొట్టికాయలు వేసిందని. వైసిపీ హంగు ఆర్బాటాలకు పోదు. బాద్యతగా పాలన చేస్తున్నాం. రాజ్యంగ పదవి పై మాట్లాడటం తప్పని చంద్రబాబు మాట్లాడటం విడ్డూరంగా వుంది. చంద్రబాబు వ్యవస్థ లపై దారుణం గా మాట్లాడారు గతంలో. టీడీపీ వారు 23మంది కూడా వైసిపీ లో చేరిపోవడానికి సిద్ధంగా వున్నారు. 2020లో టీడీపీ భూ స్థాపితం కాబోతోంది. చంద్రబాబు వెంట కోట్లు దోచుకున్న అయ్యన్న, బండారు, అచ్చెన్నాయుడు వంటి వారు తప్ప ఎవరూ మిగలరు. ఈ మీడియా సమావేశంలో సత్తి రామకృష్ణ రెడ్డి, సతీష్ వర్మ, ఫరూఖ్, కాళిదాసు రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఎమ్ఆర్ఎఫ్ ప్రాంగణ ఎంపికలు




సాగర్‌నగర్: ప్రసిద్ధ టైర్ల తయారీ సంస్థ మద్రాస్ రబ్బరు ఫ్యాక్టరీ (ఎమ్ఆర్ఎఫ్) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ప్రాంగణ నియామకాలకు ఇంటర్వ్యూలను నిర్వహించిందని ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి గురుమూర్తి గంగాధరన్ తెలిపారు. సైన్స్ విద్యార్థులకు జరిగిన ఈ ప్రాంగణ నియామకాలలో ఎమ్ఆర్ఎఫ్ సంస్థకు చెందిన క్రీడా సామగ్రి తయారీ విభాగం, పెయింటింగ్ ఉత్పత్తులు, బొమ్మలు తయారీ, కన్వేయర్ బెల్టులు, టైర్లు మరియు ట్యూబ్‌లు తయారీ విభాగాలలో ఉద్యోగాలు నిమిత్తం ఈ ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఎమ్ఆర్ఎఫ్ సంస్థ నియామక బృందం అధికారి బాబూజీ కోటేశ్వరన్ నేతృత్వంలో ఈ ఎంపిక పరీక్షలలో భాగంగా ఆన్‌లైన్ పరీక్షను నిర్వహించారు. గీతంతో పాటు నగరంలోని వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. ఎమ్ఆర్ఎఫ్ సంస్థ మెదక్ ప్లాంట్‌లో చివర దశ ఇంటర్వ్యూలను నిర్వహించనున్నారు. కాగా కరోనా వైరస్ పట్ల తీసుకుంటున్న రక్షణ చర్యలో భాగంగా తగు జాగ్రత్తలు మధ్య ఈ ఇంటర్వ్యూలను నిర్వహించినట్లు గీతం ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారి తెలిపారు.

### 24 న భైరవ స్వామి దర్శనానికి భక్తులకు

## అనుమతి నిషిద్ధం



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి అనుబంధ దేవాలయం అయినటువంటి భైరవ స్వామి ఆలయానికి ప్రతీ అమావాస్యకు భక్తులు భారీగా హాజరై పూజలు చేయడం జరుగుతున్న నేపథ్యంలో కరోనా వైరస్ నివారణ ముందస్తు చర్యలుగా 24న మంగళవారం అమావాస్య సందర్భంగా భక్తులు భారీ ఎత్తున హాజరవనున్న నేపథ్యంలో సింహాచలం దేవస్థానం అధికారులు అమావాస్య నాడు భక్తులను అనుమతించరని కనుక భక్తులు ఏవన్మంది ఆలయానికి రాకుండా తమ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని సహకరించవలసినదిగా కోరారు.

## 21న మధుమాస వేళలో సినీ సంగీత విభావరి



విశాఖపట్నం: నగరానికి చెందిన ప్రముఖ గాయకులు కడలి వీరస్వామి సమర్పణలో 'మధుమాస వేళలో' పేరిట 21వ తేదీన సాయంత్రం కళాభారతిలో నిర్వహిస్తున్న సినీ సంగీత విభావరి గోడ పత్రికను గురువారం ఆవిష్కరించారు. సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు, సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్ఎస్ఎన్ రాజు, ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, ఫణిస్వామి, మెలోడీ సత్యనారాయణతో కలిసి ఎంవీపీ డబుల్ రోడ్డు సమీపంలో వైస్ చైర్మన్ గృహంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గాయకులు కడలి వీరస్వామి, ప్రభాకర్, ఎం ఎస్ మాధవ్, త్రినాధ్, ఆచారి, తదితరులు పాల్గొని గీతాలు ఆలపించనున్నట్టు తెలిపారు. మెలోడీ క్రియేటర్స్ ఆధ్వర్యంలో మూడు గంటలపాటు సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సంగీత ప్రియులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి కళాకారులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## బిజెపి అధ్యక్షుడు ఆధ్వర్యంలో సమావేశం



భీమునిపట్నం : భీమిలి డివిజన్ భాజపా అధ్యక్షుడు డా.వాయునందనరావు అధ్యక్షతన గురువారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి పార్టీ లో కంటుభక్త రామానాయుడు జాయిన్ కావలసి ఉండగా, కరోనా వైరస్ కారణంగా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలని కేంద్రం నుంచి ఆర్డర్ రావడంతో ఈ కార్యక్రమం వాయిదా వేసినట్లు చెప్పారు. అంతేకాకుండా రూ. 3 వేల కోట్లు రూపాయలు కేంద్రం ఆపినట్లు వదంతులు రావడం కేవలం అపోహేననీ నిధులు తప్పక కేంద్రం విడుదల చేస్తుందని అన్నారు. 3వవార్డు భాజపా జనసేన ఉమ్మడి అభ్యర్థిని కుంటుభక్త సునీత మాట్లాడుతూ మోదీ ఆశయ సాధనకు కృషి చేస్తా ననీ అన్నారు. కేవలం కరోనా మహమ్మారి నుంచి ఎన్నికలు వాయిదా వేసినట్లు తెలిపారు. ఇందుకు అధికార పార్టీ ఎందుకు బురద జల్లుతుందనీ, వారు గెలవలేమని భయపడుతున్నారా అని ఎద్దేవా చేసారు. మాజీ ఎసిపి నాయకులు కంటుభక్త రామానాయుడు మాట్లాడుతూ కరోనా వైరస్ కోసం ప్రజలో అవగాహన కల్పించాలని త్వరలో ప్రజలలోకి వెళ్ళనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో 4వ వార్డు ఉమ్మడి అభ్యర్థి ధోని నాగరాజు, భాజపా జిల్లా కార్యదర్శి వాసుపల్లి శ్రీహరి, మూడో డివిజన్ భాజపా నాయకులు ప్రధానకార్యదర్శి కుమార్ రాజ్ పురోహిత్, కార్యదర్శి కంచుబోయిన రాజారావు, కోశాధికారి భరత్ కుమార్, మూడో డివిజన్ జనసేన నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్న అన్నదాన సత్రం కేశకండనశాల మూసివేత పలు ముందస్తు చర్యలు చేపట్టిన దేవస్థానం అధికారులు



సింహాచలం:కరోనా వైరస్ అరికట్టడంలో భాగంగా రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సింహాచలం దేవస్థానంలో పలు ఆంక్షలు అమలు చేస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు

ఈ ఆంక్షలు మార్చి 31వ తేదీ వరకు ఇవి అమలులో ఉంటాయనీ భక్తులు తలనీలాలు సమర్పించే కేశఖండనశాలను మూసివేత మరియు అన్నప్రసాద భవనంలో భక్తులను భోజనాలకు అనుమతించరు. బదులుగా పొంగలి, దద్యోజనం వంటి ప్రసాదాలను పొట్లాల ద్వారా పంపిణీ దేవాలయంలోకి భక్తులు ప్రవేశించే చోట చేతులు, కాళ్లు శుభ్ర పరచుకునేందుకు సబ్బు, శానిటైజర్లను అందుబాటులోథర్మల్ గన్‌లతో భక్తులను పరిశీలించిన తర్వాతే దర్శనాలకు అనుమతి ఎన్ఆర్ఐ, విదేశాల నుంచి వచ్చే భక్తులను 14 రోజులలోపు ఆలయంలోకి అనుమతించరు. జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలు న్నభక్తులను దేవాలయంలోకిఅనుమతించరు.

దేవస్థానం ప్రాంగణంలో ఉమ్మి వేయడం, ముక్కు చీదడం నిషేధించారు. ఆలయంలో జరిగే అన్ని ఆర్జిత సేవలను రద్దు మరియుఉగాది, శ్రీరామనవమి వంటి ఉత్సవాల్లో సైతం భక్తులు సామూహికంగా పాల్గొనేందుకు అవకాశం లేదు ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ఉత్సవాలను తిలకించే అవకాశం కల్పిస్తారనీఆర్జిత సేవలు మినహా స్వామికి జరగాల్సిన సేవలు, నివేదనలు, పూజలు యథావిధిగా జరుగుతాయి. భక్తులకు పాల్గొనే అవకాశం కల్పించరు. దేవస్థానం సత్రాల్లో ప్రత్యేక పరిశుభ్రత చర్యలు అమలు చేయనున్నారు. పైఅంశాలతో పాటు సింహాచలం దేవస్థానంలో తీసుకోవాల్సిన ఇతర కరోనా నియంత్రణ చర్యలపై ఆలయ అధికారులు, వైదికులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఈవో తెలిపారు. 60ఏళ్లు దాటిన వృద్ధులు, 10ఏళ్లలోపు పిల్లలు, అనారోగ్యంతో ఉన్నవారు, దివ్యాంగులు ఆలయ సందర్శనను వాయిదా వేసుకోవాలని ఈవో కోరారు.

సింహగిరిపై పవిత్ర గంగధార, కొండ దిగువన పుష్కరిణి చెరువులో భక్తులను సామూహిక పుణ్య స్నానాలకు అనుమతించరని తెలిపారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

### సంయుక్త కలెక్టర్ ఎల్ శివ శంకర్



విశాఖపట్నం : మొక్కజొన్న రైతులను ఆదుకునేందుకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని సంయుక్త కలెక్టర్ ఎల్ శివశంకర్ అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్లో నిర్వహించిన జిల్లాస్థాయి కొనుగోలు కమిటీ (DLPC) సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ హామీ మేరకు క్వింటాలుకు రూ.1760 చొప్పున మద్దతు ధర ఉంటుందని తెలిపారు . కోళ్ల పరిశ్రమ నిర్వీర్యం అవడం మూలంగా కోళ్లకు మేతగా ఉపయోగించే మొక్కజొన్న కొనుగోళ్లు తగ్గాయన్నారు. అందువల్ల మొక్కజొన్న ధర క్వింటాలుకు రూ.1200 కు తగ్గిపోయింది అన్నారు. మన జిల్లాలో భీమిలి పద్మనాభం మండలాల్లో ప్రధానంగా జొన్న పంటను రైతులు అధికంగా సాగు చేస్తున్నారని, ప్రస్తుతం పంట కోత దశలో ఉన్నదని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్లను ఏపీ మార్క్ ఫెడ్ వారు ప్రభుత్వం తరపున కొనుగోలు చేయాలన్నారు.దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లను చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు లీలావతి, డి ఆర్ డి ఎ పథక సంచాలకులు వి.విశ్వేశ్వరరావు , జిల్లా సహకార అధికారి మిల్టన్, మార్క్ ఫెడ్ మేనేజరు అరుణ, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు కాళేశ్వరరావు పద్మనాభం వ్యవసాయ అధికారి ఏ. కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ప్రముఖ సినీ హీరో మంచు మోహన్ బాబు

## జన్మదిన వేడుకలు



గాజువాక : ప్రముఖ హీరో, డైలాగ్ కింగ్, నట ప్రపూర్ణ, కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు జన్మదిన వేడుకలు పారిశ్రామిక ప్రాంతంలో గురువారం గాజువాక స్టీల్ సిటీ ఎన్ వి ఎం ఫ్యాన్స అధ్యక్షుడు గొడవ రాంబాబు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పారిశ్రామిక ప్రాంతంలోని అనాధ ఆశ్రమం పిల్లల వద్ద కేకుకట్ చేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అనాధ ఆశ్రమంలో ఉన్న పిల్లలకు భోజనం ఏర్పాటు చేసి, పళ్ళు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఆంధ్రుల అభిమాన హీరో, టైగర్ కింగ్, మకుటం లేని మహారాజు, మా మోహన్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏటా మోహన్ బాబు జన్మదిన వేడుకలు తిరుపతి లో ఉన్న విద్యా నికేతన్ లో జరుపుతున్నామని, ఈ సంవత్సరం ఆయన పేరట గాజువాక పేద పిల్లలకు భోజనం తో పాటు పళ్ళు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ కె.రాజు, లోహిత్, బచ్చల త్రిమూర్తులు, శ్రీనివాస రావు, బాల, గౌరీ శంకర్, భాస్కర్ గాజువాక స్టీల్ సిటీ మోహన్ బాబు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఉపాధిపై దెబ్బ కొట్టకండి

### రోడ్ ప్రక్కన దుకాణాలను కొంత సమయాన్ని ఇచ్చి తొలిగిచండి - కె కె రాజు



విశాఖపట్నం : నగర అభివృద్ధి లో భాగంగా రోడ్ ప్రక్కల దుకాణాలు తోపుడు బండ్లు సమాచారం లేకుండా తొలిగించి వారి ఉపాధి మీద దెబ్బకొత్తకండని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు జీవీఎంసీ అధికారులకు సూచించారు.

గురు వారం సీతమ్మధార రైతు బజార్ వెనుక గల 24 వార్డు ప్రియదర్శిని కొలనీ లో రోడ్ ప్రక్కన ఏర్పాటు చేసుకున్న చాకలి బడ్డీలను జీవీఎంసీ అధికారులు తొలిగిస్తున్నట్లు తెలుసు కున్న కె కె రాజు అక్కడకు విచ్చేసి జీవీఎంసీ అధికారులతో మాట్లాడారు. ఉన్నపళంగా తీసివేస్తే వారి ఉపాధికి ఆటంకం కలుగు తుందని వారికి ముందుగా చెప్పి కొన్ని రోజుల సమయం ఇవ్వాలని అధికారులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో 24 వార్డు వై కా పా అభ్యర్థి సాడి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా పని చేసి గెలుపునకు కృషి చేయాలి

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంకు వెంకటేశ్వర రావు



విశాఖపట్నం : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు సంక వెంకటేశ్వర ఆధ్వర్యంలో జీవీఎంసీ కి కార్పొరేటర్గా కంటెస్ట్ చేయబడుతున్న అభ్యర్థులు అందరితో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగినది వారందరికీ సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది రాబోయే జీవీఎంసీ ఎలక్షన్లో అందరూ కలిసికట్టుగా సమిష్టిగా ముందుకు వెళ్లాలని సూచించారు ఎల్లవేళలా మీ అందరికీ అందుబాటులో ఉంటానని ఏది అవసరమైతే అది చేస్తానని పార్టీ జెండాల రెపరెపలు ఆడిస్తూ జివిఎంసి ఎలక్షన్స్ లో మన సత్తా ఏమిటో నిరూపించుకోవాలని అభ్యర్థులందరూ గెలుపు బాటలో పయనించాలని వారు సూచించారు. వెంకటేశ్వరరావు సంకు మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి అభ్యర్థులకే ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో మహమ్మద్ అలీ, సింకా, గొల్లకోటా సుబ్బారావు, గొంప గోవిందు శ్రీనివాసరావు, గుత్తుల శ్రీనివాస్ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## షేక్ హ్యాండ్ ఇవ్వొద్దు.. నమస్కారం సాంప్రదాయం



హైదరాబాద్: ప్రాణాంతక మహమ్మారి కరోనా వైరస్ ప్రపంచ దేశాలను వణికిస్తోంది. ఈ వైరస్ బారిన ఎప్పుడు, ఎలా పడతామోనని ప్రజలంతా భయాందోళనకు గురవుతున్నారు. దీని నుంచి జాగ్రత్తగా ఉండాలంటూ ప్రముఖులు, సెలబ్రెటీలు ప్రజలకు సూచనలు ఇస్తున్నారు. బాలీవుడ్ నుంచి కోలివుడ్ వరకూ ప్రముఖ నటినటులంతా తమ అభిమానులకు తగిన సలహాలు సూచనలు ఇస్తున్నారు. ఈ క్రమంలో తాజా మెగాస్టార్ చిరంజీవి కరోనా వైరస్ నుంచి అప్రమత్తంగా ఉండాలంటూ తన అభిమానులకు గురువారం వీడియో ద్వారా సందేశం ఇచ్చారు.

**కరోనా కష్టాలు అన్నీ ఇన్నీ కాదయా!**

కరోనా ప్రాణాంతకం కాకపోవచ్చు కానీ నిర్లక్ష్యం చేస్తే మహమ్మారిగా మారే ప్రమాదం ఉందని చిరంజీవి హెచ్చరించారు.





49 వ వార్డు బర్మా క్యాంప్‌లో శ్రీ నూకంబిక అమ్మవారు మహోత్సవంలో అన్నసమారాధన కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్. రాజు, 49వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి అల్లు శంకర్రావు, సిరికి వెంకట్రావు, శంకుతల, మంగ, మారుతి నాయుడు, చంద్రశేఖర్, ఢిల్లీరావు, వీ.సుధాకర్, శ్యామల, ఐ రవి కుమార్, విత్తనాల శివ ప్రసాద్, సూరి, తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## తప్పు.. ఒప్పు

పదవీ విరమణ పొందిన న్యాయమూర్తులకు కాంగ్రెస్ పార్టీ పదవులు కట్టబెట్టినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ తప్పుపట్టింది. ఇప్పుడు బీజేపీ అధికారంలో ఉండి మాజీ న్యాయమూర్తులకు పదవులు ఇస్తే, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నది. కొందరు న్యాయమూర్తుల పాత తీర్పుల చిట్టాను తవ్వితీసి, ఫలానా తీర్పునకు ప్రతిఫలం అని ఆరోపణలు చేస్తున్నారు. మాజీ న్యాయమూర్తులకు పదవులు ఇవ్వకూడదనే సూత్రబద్ధ విధానానికి ఏ పార్టీ కూడా కట్టుబడి ఉండటం లేదు. కానీ నైతిక విలువలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే దిగజారుడుతనం రెండు పార్టీలలోనూ కనిపిస్తున్నది. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయిని రాజ్యసభ సభ్యునిగా రాష్ట్రపతి నియమించడంతో, మాజీ న్యాయమూర్తులకు పదవులు కట్టబెట్టవచ్చునా, వారు స్వీకరించడం సబబా అనే చర్చ మళ్ళీ మొదలైంది. గొగోయి పదవీకాలం చివరి దశలో రాఫెల్, అయోధ్య వంటి కొన్ని కీలకమైన కేసులపై తీర్పు ఇచ్చారు. పదవీవిరమణ పొందిన నాలుగు నెలల్లోనే ఆయనకు మళ్ళీ పదవీ భాగ్యం కలిగింది. రాఫెల్ వివాదం ఎన్నికల సమయంలో అధికారపక్షాన్ని ఇరుకున పెడుతున్న దశలో వెలువడిన తీర్పు ప్రధానికి ఊరట కలిగించిందని కొందరు ఎత్తి చూపుతున్నారు. బీజేపీని ఇబ్బంది పెట్టడానికి చేస్తున్న ఈ విమర్శలు గొగోయి నిబద్ధతను ప్రశ్నార్థకం చేయడంతోపాటు న్యాయవ్యవస్థ విశ్వసనీయతను కూడా బోనులో నిలబెట్టడం ఆందోళనకర విషయం. మాజీ న్యాయమూర్తులకు పదవులు కట్టబెట్టకూడదనే చట్టపరమైన అడ్డంకి ఏమీ లేదు. కానీ ఈ విధానం మంచిది కాదనే చర్చ 1950 దశకం నుంచే ఉన్నది. శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థల మధ్య రాజ్యాంగవేత్తలు స్పష్టమైన హద్దులు విధించారు. స్వతంత్ర న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్యానికి ప్రాణం. న్యాయవ్యవస్థ పరిధిలోకి కార్యనిర్వాహకశాఖ బహిరంగంగా చొరబడనప్పటికీ, ఇతరత్రా ప్రలోభపెట్టడం ద్వారా ప్రభావితం చేసే అవకాశం ఎప్పుడూ పొంచి ఉంటుంది. అందువ ల్ల పదవీవిరమణ పొందిన న్యాయమూర్తులకు పదవులు కట్టబెట్టడం మంచిది కాదనేది బలమైన వాదన. మాజీ న్యాయమూర్తులకు పదవులు కట్టబెట్టడం సరైన విధానం కాదని పద్నాలుగవ లా కమిషన్ స్పష్టంచేసింది. పదవుల కోసం చూసే న్యాయమూర్తులు తమ విధిని సక్రమంగా నిర్వహించలేరని ప్రజలు భావించవచ్చునని కూడా అభిప్రాయపడ్డది. పలు కేసుల్లో ప్రభుత్వం కక్షిదారుగా ఉంటుంది. అందువల్ల మాజీ న్యాయమూర్తులు ప్రభుత్వ చలువతో పదవులు పొంద డం భావ్యం కాదనే అభిప్రాయం కూడా ఉన్న ది. నెహ్రూ హయాంలో కొందరు న్యాయమూర్తులు తమ పదవులకు రాజీనామా చేసి ఇతర పదవులు చేపట్టిన ఉదంతాలున్నాయి. 1958 లో ప్రధాని నెహ్రూ కోరికపై జస్టిస్ ఎం.సి.చాగ్లా బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవికి రాజీనామా చేసి అమెరికాకు రాయబారిగా వెళ్ళారు. దేశవిదేశాల్లోని శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలను, వివిధరంగాలలోని నిష్ణాతులను నెహ్రూ గుర్తించి ఉపయోగించుకునేవారు. అందువల్ల చాగ్లా నియామకం పట్ల రాద్ధాంతం చెలరేగలే దు. ఇందిరా గాంధీ పాలన మొదలైన తర్వాత వ్యవస్థల పతనం, నైతిక విలువలు పడిపోవడం ప్రధాన సమస్యగా మారింది. 1983లో జస్టిస్ బహరుల్ ఇస్లాం ఒక క్రిమినల్ కేసులో బీహార్ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రాకు అనుకూలం గా తీర్పు ఇచ్చి, అనతికాలంలోనే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేయడం గమనార్హం. 'పదవీ విరమ ణ తర్వాత ఇచ్చే పదవులు, పదవీవిరమణకు ముందు ఇచ్చే తీర్పులను ప్రభావితం చేస్తాయ'ని బీజేపీ దివంగత ప్రముఖుడు అరుణ్ జైట్లీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన వ్యాఖ్య విస్త ృత ప్రచా రం పొందింది. పదవీ విరమణ పొందిన న్యాయమూర్తులకు కాంగ్రెస్ పార్టీ పదవులు కట్టబెట్టినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ తప్పుపట్టింది. ఇప్పుడు బీజేపీ అధికారంలో ఉండి మాజీ న్యాయమూర్తులకు పదవులు ఇస్తే, ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నది. కొందరు న్యాయమూర్తుల పాత తీర్పుల చిట్టాను తవ్వితీసి, ఫలానా తీర్పునకు ప్రతిఫలం అని ఆరోపణలు చేస్తున్నారు. మాజీ న్యాయమూర్తులకు పదవులు ఇవ్వకూడదనే సూత్రబద్ధ విధానానికి ఏ పార్టీ కూడా కట్టుబడి ఉండటం లేదు. కానీ నైతిక విలువలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే దిగజారుడుతనం రెండు పార్టీలలోనూ కనిపిస్తున్నది. పరస్పరం బురద జల్లుకునే క్రమంలో, ప్రజల్లో న్యాయవ్యవస్థను పలుచన చేస్తున్నామనే స్పృహ జాతీయ పార్టీలుగా చెప్పుకునే ఈ రెండింటికీ లేకపోవడం బాధాకరం. నైతికవిలువల పరిరక్షణ పట్ల నిజంగా నిబద్ధత కనుక ఉంటే, రెండుపక్షాలకు చెందిన పెద్ద మనుషులు కూర్చొని ఈ అంశంపై ఏకాభిప్రాయానికి రావచ్చు. న్యాయమూర్తుల సేవలను సమాజానికి వినియోగించుకోవడంలో తప్పు లేదు.

# టిడిపి కుట్రలు మానుకోవాలి

### - మంత్రి ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట : దేశంలో అన్ని రాష్ట్రాలూ ఆంధ్ర ప్రదేశ్ వైపు చూసేలా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతమైన పరిపాలన సాగిస్తున్నారని, అలాంటి ఈ రాష్ట్రంలో తనకు భద్రత లేదంటూ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ కేంద్రానికి లేఖ రాయడం టిడిపి కుట్రలో భాగమేనని రహదారులు, భవనాల శాఖామంత్రి ధర్మాన కృష్ణదాస్ ఆరోపించారు. నరసన్నపేట పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

తనకు విచక్షణాధికారాలు ఉన్నాయని ఎవరినీ సంప్రదించకుండా ఎన్నికలు వాయిదా వేసిన రమేష్ కుమార్, ఏ విచక్షణతో కేంద్రానికి లేఖ రాశారని ప్రశ్నించారు. ఆ లేఖను అతడే రాస్తే ధైర్యంగా ముందుకొచ్చి చెప్పాలని, అంతేకానీ టీడీపీ నేతలతో సామాజిక మాధ్యమాల వేదిక గా దానిని వైరల్ చేయాలనుకోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. లేఖ పై దర్యాప్తు చేయాలని తమ పార్టీ ఎమ్మెల్యేల బృందం డిజిపిని కలిసి గురువారమే ఫిర్యాదు చేసిందని దీనిపై విచారణ మొదలైతే నిజాలు నిగ్గు తేలుతాయన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న పేరు ప్రఖ్యాతులకు మచ్చ తెచ్చి, ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనే కుట్ర ఆ లేఖలో దాగి ఉందని అనుమానం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుందని, పంచాయతీ ఎన్నికల్లో కూడా వైఎస్సార్సీపీ మద్దతుదారులే అత్యధిక స్థానాలు ఏకగ్రీవం చేసుకుంటారని ఓర్వలేని ప్రతిపక్షం, ఈ ఎన్నికలను అడ్డుకోవాలని చూసిందని, ఆరు వారాల కాదు, ఆరు నెలల తర్వాత ఎన్నికలు జరిగినా అన్ని చోట్లా వైఎస్ఆర్ సీపీ క్లీన్ స్వీప్ చేస్తుందని గుర్తెరగాలన్నారు. చంద్రబాబు ఆక్రోశం, రాజకీయ దురుద్దేశం, ఇక్కడ అనిశ్చిత పరిస్థితులను తెచ్చేందుకు పడుతున్న ఆరాటం అంతా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని బాబుకు తగిన బుద్ధి చెబుతారని మంత్రి కృష్ణ దాస్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సత్యవరం ఎం.పి.టి.సి. ఆరంగి మురళీబాబు, వైయస్ఆర్ సిపి సీనియర్ నాయకులు కోరాడ చంద్రభూషన్‌గుప్తా, బురెల శంకర్, జి. దాళినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆ లేఖపై రమేష్‌కుమార్ మౌనం వీడాలి



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే దమ్ము లేక టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఈసీని అడ్డం పెట్టుకుని కుట్ర చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ గౌతమ్ సవాంగ్‌ను గురువారం మంగళగిరి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేల బృందం కలిసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రమేష్‌కుమార్ పేరుతో సర్క్యులేట్ అయిన లేఖపై ఈ సందర్భంగా వారు డీజీపీ ఫిర్యాదు చేశారు. డీజీపీని కలిసిన వారిలో ఎమ్మెల్యేలు అంబటి రాంబాబు, జోగి రమేష్, కైలే అనిల్ కుమార్, పార్థసారథి, మల్లాది విష్ణులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్రలో భాగంగా ఈ లేఖను సర్క్యులేట్ చేసినట్టుగా నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ లేఖ ఎక్కడి నుంచి బయటకు వచ్చిందో దర్యాప్తు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేల బృందం డీజీపీని కోరింది. రమేష్‌కుమార్ పేరిట ప్రచారంలోకి వచ్చిన లేఖతోపాటు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై కీలక సమాచారాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు డీజీపీకి అందజేశారు. ఈ సమావేశం అనంతరం అంబటి రాంబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై ఒక మనిషి అడ్డమైన రాతలు రాస్తే.. ధ్రువీకరణ లేకపోయినా దానిని పత్రికలు ప్రచురించడం దారుణమని అన్నారు. రాజ్యంగ వ్యసవ్థలో ఉన్న వ్యక్తి ఇలా వ్యవహరించడం సరైనాదేనా అని ప్రశ్నించారు. ఆ లేఖ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ రాస్తే ధైర్యంగా ఒప్పుకోవాలన్నారు. రమేష్‌కుమార్ మౌనంతో ఆ లేఖపై తమ అనుమానాలు బలపడుతున్నాయని తెలిపారు. నిమ్మగడ్డ రమేష్‌కుమార్ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. ఆ లేఖకు సంబంధించి వాస్తవాలు బయటికొచ్చే వరకు పోరాడతామన్నారు. అధికారులపై దౌర్జన్యం చేసే అలవాటు తమకు లేదని స్పష్టం చేశారు.

## నేటినుంచి భక్తులకు అప్పన్న దర్శనాలు నిలిపివేత

సింహాచలం: అప్పన్న భక్తులకు నేటినుంచి దర్శనాలు నిలిపివేస్తున్నట్లు దేవస్థానం ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు తెలిపారు రోజు రోజుకూ కరోనా వైరస్ విజృంభిస్తున్న నేపథ్యంలో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ట్రస్టు బోర్డు చైర్మన్ మరియు సభ్యులు తో సమావేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు దేవాదాయ శాఖ కమీషనర్ అనుమతి తో దర్శనాలు నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలియజేశారు తదుపరి దర్శనాలు ప్రాంభం ఎప్పుడో తెలియజేస్తామని స్వామివారికి జరగవలసిన అన్ని సేవలు జరుపుతామని ఆలయం తెరిచే వుంటుందని భక్తులకు మాత్రం దర్శనాలు లభించవని కనుక భక్తులు సహకరించవలసినదిగా కోరారు.

# ఫిజియోథెరపి పరికరాలను ప్రారంభించిన కలెక్టర్

### - జిల్లా కలెక్టర్ జె.నివాస్



శ్రీకాకుళం : జిల్లా రెడ్ క్రాస్ సంస్థ మెడిసన్ బ్యాంకులో ఫిజియోథెరపి నూతన పరికరాలను సి.వి.యన్.నాగజ్యోతి సంక్షేమ సేవా సంఘం ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జె.నివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫిజియోథెరపి పరికరాలను ప్రారంభించారు. అనంతరం జిల్లా రెడ్ క్రాస్ సంస్థ మెడిసన్ బ్యాంకులో అందిస్తున్న సేవలు గురించి కలెక్టర్ రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ పి.జగన్మోహనరావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిజియోథెరఫి పరికరాల సహాయంతో వెన్నుముక, కీళ్లనొప్పులు, పక్షవాతం వంటి ఇతర సమస్యలతో బాధపడేవారికి అనుభవజ్ఞులైన వైద్యులచే ఉచిత వైద్యాన్ని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందని చెప్పారు. అల్ట్రాస్కానింగ్, ఎలక్ట్రికల్ షాకింగ్ మెషీన్ వంటి కీలకమైన పరికరాలను ఇక్కడ ఏర్పాటుచేయడం జరిగిందని, వాటినిని ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం శుభదాయకం అని పేర్కొన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యం లో వెన్నుముక, కీళ్లనొప్పులు రావడం సహజమని అటువంటి వారికి సహాయపడే కార్యక్రమం ఇదని కలెక్టర్ తెలిపారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి తన పూర్తి సహాయ సహకారాలను అందించిన దాతలైన సి.వి.ఆర్.మూర్తి, సి.పద్మావతి గారిని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. తొలుత నూతన పరికరాల సహాయంతో రోగులకు అందిస్తున్న విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ పి.జగన్మోహనరావు, ఫిజియోథెరఫీ పరికరాల దాత సి.పద్మావతి, మధుమేహ వైద్య నిపుణులు డా. కెల్లి చిన్నబాబు, ఫిజియోథెరఫిస్ట్ డా. లక్ష్మణమూర్తి, రెడ్ క్రాస్ సభ్యులు బలివాడ మల్లేశ్వరరావు, నిక్కు హరి సత్యనారాయణ, రెడ్ క్రాస్ సిబ్బంది కె.సత్యనారాయణ, బి.సతీష్, బి.శ్రీధర్, విజయ్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# కరోనా ఎఫెక్ట్ తో నేటి నుండి సత్యదేవుని ఆలయం మూసివేత

### - స్వామివార్లకు జరగవలసిన నిత్యకైంకర్యములన్నీ ఏకాంతంగా శాస్త్ర ప్రకారం జరుగును



అన్నవరం...తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్న కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు భక్తులకు ది. 20.03.2020 నుండి శ్రీ స్వామివారి దర్శనములు మరియు సేవలు నిలుపుదల చేయడమైనది. కావున భక్తులు సహకరించవలసిందిగా కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు కోరడమైనది.నేడు ఉదయం నుంచి ఆలయంలో దర్శనాలు రద్దు.కేవలం స్వామివార్లకు జరగవలసిన నిత్యకైంకర్యములన్నీ ఏకాంతంగా శాస్త్ర ప్రకారం జరుపబడును.దయజేసి భక్తుల గమనించగలరు.

ఎవరు అన్నవరం క్షేత్రమునకు రావద్దని,భక్తుల ఆరోగ్యం జాగ్రత్త కొరకు తీసుకున్న చర్య మాత్రమే.అదేవిధంగా అన్నదానం కూడా రద్దు చేయబడినదని ఈవో త్రినాధరావు తెలిపారు.

## ప్రపంచ పిచ్చుకల దినోత్సవం. (మార్చి 20)

ప్రకృతి లో పిచ్చుకలది ప్రత్యేక స్థానం. సూర్యోదయ, సూర్యాస్తమయ సమయానికి సంకేతంగా కిలకిల రాగాల ధ్వనులు చేస్తూ, ఏ కొమ్మపై వాలినా, ఏ గుమ్మంపై వాలినా తన రెక్కల సవ్వడితో చూపరుల హృదయాలను సమ్మోహన పరిచే పిచ్చుకల రేడియేషన్ టవర్లు, వాతావరణంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల వేడి, శబ్ద కాలుష్యాలకు ఎగిరిపోతున్నాయి. 1990 దశకంలో మన ఇంటి ఆవరణలో ఏదో లోటు అనిపించడం మొదలైంది. పరిశీలించి చూస్తే ఏముంది, కిచ కిచ లాడుతూ మనతో పాటు ఉండే పిచ్చుక కనబడకుండా పోయింది.

# ఉత్తరాంధ్రకు ఉరి.. అమెరికాకు సిరి..

### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గోవిందరావు




ఎచ్చెర్ల: కొవ్వాడ అణుపార్కు ఉత్తరాంధ్రకు ఉరి అమెరికాకు సిరి అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గోవిందరావు అభివర్ణించారు. వినాశకర కొవ్వాడ అణుపార్కు వెంటనే రద్దు చేయాలని కోరుతూ ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో గురువారం చిలకపాలెంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొవ్వాడలో అణుపార్కు పెట్టడమంటే శ్రీకాకుళం జిల్లాలో అణుబాంబు పెట్టడమేనని, ఏ చిన్న ప్రమాదం జరిగినా ఇటు కాకినాడ నుండి అటు ఛత్రాపూర్ వరకు జీవకోటి సర్వనాశనం అవుతుందని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం అణుపార్కుకు అనుకూలంగా జిఓలు తెచ్చి మోసగించిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం అణుపార్కుకు వ్యతిరేకంగా శాసనసభలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. గుజరాత్ రాష్ట్రంలోని మితివిర్దిలో పెట్టాల్సిన అణుప్లాంట్ అక్కడ రైతులు,ప్రజలు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు వలన కేంద్ర బిజెపి ప్రభుత్వం కొవ్వాడకు తరలించిందని విమర్శించారు. అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, జపాన్, జర్మనీ వంటి దేశాలు అణువిద్యుత్తు కేంద్రాలు ప్రమాదమని మూసివేస్తుంటే ఇక్కడ పెట్టడమేంటని ప్రశ్నించారు. అమెరికాలోని కరోలినా రాష్ట్రంలో అణువిద్యుత్తు కేంద్రం నిర్మాణానికి సుమారు 50 వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రమాదకరమని మధ్యలో నిర్మాణం నిలుపుదల చేసారని తెలిపారు. అణు రేడియో ధార్మికత వలన భూమి, నీరు, గాలి సమస్తం విషతుల్యం అవుతుందని, ప్రజలు క్యాన్సర్ వంటి భయంకర వ్యాధులు బారిన పడుతారని అన్నారు. అణువిద్యుత్తు అత్యంత ఖరీదైనదని అణువిద్యుత్తు కేంద్రం ద్వారా విద్యుత్ తయారు చేస్తే యూనిట్ రూ. 20/- అవుతుందని, నీరు, గాలి, సూర్యరశ్మితో చౌకగా విద్యుత్ తయారు చేయవచ్చని అన్నారు. అమెరికా కార్పొరేట్ ప్రయోజనాలు కోసమే కేంద్ర బిజెపి ప్రభుత్వం కొవ్వాడ అణుపార్కు పెడుతుందని విమర్శించారు. కొవ్వాడ అణుపార్కును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. కొవ్వాడ అణుపార్కుకు వ్యతిరేకంగా ఈ నెల 28న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సి.హెచ్. అమ్మన్నాయుడు, తోనంగి.నందోడు, పి.రామచంద్ర రావు, పి.కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

# వనితా వాకర్స్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ




గురువారం ఉదయం 10 గంటలకు. వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చడానికోసం ,మాధవధార 48 బస్ రూట్ మాధవధార బస్ స్టాప్ నాలుగురోడ్ల కూడలి వద్ద. మహిళా వాకర్స్ క్లబ్. మాధవధార... ఉచిత మజ్జిక పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమం డిప్యుటీ గవర్నర్ వాకర్ వి.ప్రమీల ప్రారంభించారు. కార్యక్రమంలో సుమారు 200 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు వాకర్ ఎస్.లాలితారెడ్డి, అధ్యక్షురాలు ఇల్లూరి ఇందిరా దేవి, కార్యదర్శి శిరీష, కోశాధికారి శేషుమాణి, హిమబిందు, ప్రసూన, లీలనాయుడు, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**FINANCE**
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
96665 47338

**బిజినెస్ ఆఫర్**
అవగాహన కోసం రాజమండ్రి వచ్చి రూ.1650లతో కొన్నవారికి, కొనిపించిన వారికి బహులాభాల అపూర్వ అవకాశం.
9393068546, 6300172408

**CHANGE OF NAME**
I, INDHANA ASWINI TIRMULA RAJVARDHAN (Old Name) s/o INDHANA LAKSHMI NARASIMHA PRASAD, Residing at 50-53-4/4/9, FNO.303, ESWAR MEDOWS, BS LAYOUT, SEETHAMMADHARA, VISAKHAPATNAM, AP changing my name from INDHANA ASWINI TIRMULA RAJVARDHAN (OLD Name) to INDHANA ASWINI TIRUMALA RAJVARDHAN (New Name) S/o INDHANA LAKSHMI NARASIMHA - PRASAD henceforth I am being called as INDHANA ASWINI TIRUMALA RAJVARDHAN (New Name) for all purposes.

# పర్యాటకులు లేక బొర్ర గుహలు వెలవెల

అనంతగిరి : మండల కేంద్రం బొర్రా గ్రామ పంచాయతీ పర్యాటక కేంద్రంగా పేరు ప్రఖ్యాతులున్న బొర్ర గుహలు పర్యాటకులకు లేక వెలవెల పోతుంది కరోనా వైరస్ దెబ్బకు బొర్రా గుహలు పర్యాటకులు రావడం లేదు బెంగాలీ వారు ఇతర రాష్ట్రాల నుంచి పర్యాటకులు ఎక్కువగా వచ్చేవారు కరుణ వైరస్ వలన పర్యాటకులు రావటం మానేశారు కిరండోల్ రైలు వచ్చినప్పుడు పర్యాటకులు ఎక్కువమంది వచ్చేవారు కానీ ఇప్పుడు ఎవరు పర్యాటకులు రావడంలేదని పర్యాటకులను నమ్ముకున్న టూరిస్ట్ కార్లు మిగతా వాహనాలు ఖాళీగా ఉన్నాయి. బొర్రా గుహలకు ఆదాయం పూర్తిగా పడిపోయింది.

# లోక కళ్యాణార్థం సింహాద్రినాథునికి ప్రత్యేక పూజలు



సింహాచలం: సింహాద్రినాథునికి లోక కళ్యాణార్థం కాంక్షిస్తూ ప్రస్తుతం ప్రపంచాన్ని గడగడ లాడిస్తున్న కరోనా వైరస్ బారినుండి జనులను కాపాడమంటు గురువారం నాడు స్వామి వారి కళ్యాణ మండపంలో వైదికులు అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఎం.వెంకటేశ్వర రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన ఉండాలి

కోటవురట్ల : ప్రతీ ఒక్కరికి చట్టాలపై అవగాహన తప్పనిసరిగా ఉండాలని కోటవురట్ల ఎస్సై సురేష్ అన్నారు. మండలంలో పందూరు గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదన్నారు. జూదం, అనధికారికంగా మద్యం గొలుసు దుకాణాలు ఏర్పాటు చేసినా చర్యలు తప్పవన్నారు. వరహానదిలో అనుమతి లేకుండా ఇసుకను తరలించినా కేసులు పెడతామని హెచ్చరించారు.

# కంటి అద్దాలు పంపిణీ




గొలుగొండ : గొలుగొండ మండలం పాకలపాడు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ వారి ఆధ్వర్యంలో జిల్లా అంతర నివారణ వారిచే ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి వారికీ ఉచితంగా కళ్లద్దాల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాళ్ళ నాయుడు,మేడిశెట్టి చంటి,రాజానా, అప్పలనాయుడు, మేడిశెట్టి అప్పలనాయుడు, అల్లు రమేష్, పోలిరెడ్డి గంగరాజు, పోలిరెడ్డి గోవింద తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి కనిపించుటలేదు

**ఆచూకీ తెలిస్తే దయచేసి తెలుపగలరు**



మర్రి నాగేశ్వరరావు

అనంతగిరి : మర్రి నాగేశ్వర రావు, జామిగూడ గ్రామము, రంగశిల పంచాయతీ హుకుం పేట మండలం. ఈనెల 13 నుండి ఇప్పటి వరకు కనిపించటం లేదు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. దయచేసి మీ యొక్క ఏరియాలో కనిపిస్తే సమాచారంఇవగలరు. మాయొక్క ఫోన్ నెంబర్ 9491764181, 9441140115.

# మధ్యాహ్నం ఎండలు... సాయంత్రం జల్లులు



దేవరాపల్లి : మార్చి నెలలోనే ఎండలు విపరీతంగా పెరిగాయి. ఒక పక్క ఎండలు మరో పక్క వక్కపోతతో ప్రజలు అల్లాడు తున్నారు. గత రెండు రోజులుగా సాయంత్రం వేళలో ఆకా శంలో కారుమబ్బులతో ఒక్క సారిగా చల్లని వాతావరణం నెలకొని చిరు జల్లులతో జనం చేదదీరు తున్నారు. బుధవారం రాత్రి మోస్తారు వర్షం కురిసింది. దీనితో గురువారం కొంత వేడి తగ్గింది.

# నూతన పంచాయతీ ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు వినతి



నర్సీపట్నం : రావికమతం మండలం టి.అర్జాపురం శివారు పి.కొట్నాపల్లి, డోలవానిపాలెం, రామన్నదొరపాలెం, గదబపాలెం, కె.కొట్నాపల్లి గ్రామాలను కలిపి నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని సిపిఐ ఆధ్వర్యంలో గురువారం నర్సీపట్నం ఆర్డీవో కె.లక్ష్మీశివజ్యోతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివలంక కొండలరావు మాట్లాడుతూ పై గ్రామాలను టి.అర్జాపురం పంచాయతీ నుండి వేరు చేసి నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలన్నారు. జిఒ 167 ప్రకారం కె.కొట్నాపల్లి గ్రామం పేరున ప్రభుత్వం నూతన పంచాయతీగా ఏర్పాటు చేశారన్నారు. అయినప్పటికీ పంచాయతీ గ్రామసభ ఆద్వరా పైన తెలిపిన ఐదు గిరిజన గ్రామాలన్ని ఒకటే పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థుల సమక్షంలో నివేదిక తయారుచేశారని, కొత్తగా ఏర్పాటు చేసిన కె.కొట్నాపల్లి పంచాయతీలో రామన్నదొరపాలెం, గదబపాలెం అను మూడు గ్రామాలు మాత్రమే ఒక నూతన పంచాయతీగా ఏర్పాటు చేసి మిగిలిన పి.కొట్నాపల్లి, డోలవానిపాలెం గిరిజన గ్రామాలను టి.అర్జాపురం పంచాయతీలోనే ఉంటడం అధికారుల తప్పిదమన్నారు. ఐదు గిరిజన గ్రామాలను ఒకే పంచాయతీగా ఏర్పాటు చేయాలని, దీనిపై ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కావున ఇప్పటికైనా పై గ్రామాల గిరిజన గ్రామాలకు పంచాయతీగా ఏర్పాటు చేయాలని లేకుంటే రానున్న ఎన్నికల్లో ఎన్నికలను బహిష్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, సిపిఐ రావికమతం మండల సెక్రటరీ జి.జోగిరాజు, మల్ల లక్ష్మనరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐదు నెలలుగా అందని జీతాలు



లొంగువర్తి పంచాయతీ దమ్ముశాలవలస గ్రామ వాలంటీర్

అనంతగిరి : ప్రభుత్వ సేవలను ప్రతి లబ్దిదారునికి ఇంటికి చేరాలనే ఉద్దేశంతో గ్రామ వాలంటీర్ వ్యవస్థను ప్రభుత్వం తీసుకు వచ్చింది వీళ్లకు నెలకు ఐదు వేల రూపాయలు జీతం ఇవ్వటానికి ప్రభుత్వం ఆమోదం చేసి రాష్ట్రంలో ఉన్న ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలెంటర్ నునియమించింది వాలంటీర్లకు ప్రతి నెల రెండు మూడు తారీకు జీతాలు వారి ఎకౌంట్లో జమ అవుతుంది కానీ మండలంలో గల మారుమూల పంచాయతీ లంగుపర్తి క్లస్టర్ లోదమ్ము శాల వలస కు చెందిన వాలంటీర్ కు ఇపటి వరకు జీతం అందలేదు పలు మార్లు పంచాయతీ కార్యదర్శి యరపాత్రుడు కు చేపిన సమస్య పరిష్కారం కాలేదు అని వాలంటీర్ సిద్దు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అలాగే మండల పరిషత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వినతి పూర్వకంగా తెలియజేసిన తనకు రావలసిన జీతం రావట్లేదని తమ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని విలేకరుల ఎదుట వాపోయాడు ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు ఐదు నెలల జీతం రావటానికి అధికారులు కృషి చేయాలనీ కోరారు.

# గోవాడలో అదుపు తప్పిన ట్రాక్టరు

**మూడు బైకులు ఢీ, తృటిలో తప్పిన పెను ప్రమాదం**



గోవాడ ప్రధాన రహదారిలో అదుపు తప్పి గోడను ఢీకొని ఆగిన ట్రాక్టరు



ట్రాక్టరు ఢీకొనడంతో రోడ్డుపై పడ్డ మూడు ద్విచక్రవాహనాలు

చోడవరం : మండలంలోని గోవాడ గ్రామంలో భోగాపురం ప్రధాన రహదారిట్రాక్టరు అదుపు తప్పి పెను ప్రమాదం తప్పింది. గురువారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో గోవాడ భోగాపురం రోడ్డులో పరదేశమ్మ వారి గుడి సమీపంలో కర్రల లోడుతో వెళుతున్న ట్రాక్టరు ఒక్కసారిగా అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న ద్విచక్రవాహనాలను ఢీకొట్టి, పక్కనే ఉన్న డ్రైనేజీ గోడను ఢీకొట్టి ఆగింది. అదృష్ట వశాత్తు ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

గ్రామాలు, జనావాశాల మధ్య వెళ్ళేటప్పుడు వాహనదారులు సంయమనం పాటించాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# వరిగడ్డికి పెరిగిన డిమాండ్

- వరి కోత మిషన్ కావడంతో పనికిరాకుండా పోతున్న గడ్డి
- గడ్డిని తగలబెట్టిల్సిన దుస్థితి
- పాడి రైతులకు తప్పని ఇబ్బందులు



దేవరాపల్లి : రానున్నవేసవిలో పశువులను మేపుకునేందుకు రైతులు వరిగడ్డిని కొనుగోలు చేస్తున్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వ్యవసాయం తర్వాత రైతులు పశుపోషణ కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పలు కుటుంబాలు పశుపోషణ పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ వరి సాగు ఆశాజనకంగా లేకపోవడంతో రబీలో అధిక దిగుబడులు సాధించాలని సంకల్పం తో రైతన్నలు వరినూర్పిడులు యంత్రాలతో చేశారు. దీంతో వరి గడ్డి పశుపోషణ కు ఎందుకు పనికిరాకుండా పోతుంది. ఫలితంగా రైతులు తగలబెడుతున్నారు. పశువులకు దాణా కు అవసరమైన ఎండు గడ్డి కొరత ఏర్పడుతుంది. పశుపోషణకు ఆవేదన: అన్నదాతలు వరి నూర్పిడిని యంత్రాలతో చేయటంవల్ల వరిగడ్డి చిన్న చిన్న ముక్కలు గా వస్తుంది. దీనిని పశువుల మేత కోసం ఉపయోగించాల్సి ఉండగా వాటిని కొన్ని చోట్ల పంట పొలాల్లోని తగలబెడుతున్నారు. దీనితో గడ్డి కొరత ఏర్పడుతుంది. పొలంలో గడ్డిని తగల పెట్టడం వలన భూమిలో ఉండే సూక్ష్మ పోషకాలు చనిపోతున్నాయి. ఫలితంగా భూసారం తగ్గిపోతుంది. ఎండు గడ్డి కొరత ఏర్పడుతుంది దీనివలన పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని పాడిపోషకలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కొండెక్కిన ధర:** గతంలో వరి ఎండుగడ్డి ధర చాలా తక్కువగా ఉండేది. ఈ మధ్యకాలంలో వారిని నూర్పుళ్ళు యంత్రాలతో చేయడం ప్రారంభించిన నాటి నుంచి గడ్డి కొరత ఏర్పడి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫలితంగా పశుపోషణ కష్టమవుతుంది వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎకరం గడ్డి రూ. 2000 నుంచి రూ. 3000 మధ్యలో ధరలు ఉండేవి నేడు రూ. ఎకరం గడ్డి కొనుగోలు రూ. 8 వేల నుంచి రూ.10 వేలకు పలుకుతున్నాయి. రానున్న రోజుల్లో ఇంకా ఏం పెరిగే అవకాశం ఉండడంతో ముందుగానే కొనుగోలు చేసుకుంటున్నామని పశుపోషకలు పేర్కొంటున్నారు. గడ్డిని కొనుగోలు చేసి దాన్ని తరలించేందుకు దూరాన్ని బట్టి రూ. 4వేలు నుంచి రూ. 8000 వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని పాడిపోషకులు వాపోతున్నారు.

ఇతర ప్రాంతాలకు తరలింపు: పల్లె ప్రాంతాల్లో వరి నూర్పిడి లు ప్రారంభం నుంచి ఎండుగడ్డిని మహా నగరం తో పాటు విశాఖపట్నం జిల్లా నలుమూలలకు ఇతర జిల్లాలకు ట్రాక్టర్లతో పశుపోషకాలు తరలించుకు పోతున్నారు. చాలా ప్రాంతాల్లో ఎండుగడ్డి కొరత ఉండటంతో ఆ ప్రాంతాల నుంచి వచ్చి పాడి రైతులు ఎకరాల చొప్పున, గడ్డిమేటు ల చొప్పున, ట్రాక్టర్లు చొప్పున, పాడి రైతులు ఎండుగడ్డి ను కొనుగోలు చేసి ట్రాక్టర్లతో నిత్యం తరలిస్తున్నారు.

# నేటి నుంచి యానంలో 144 సెక్షన్ అమలు: ఆర్ఏ

యానాం : ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనా వైరస్ కారణంగా కేంద్రపాలిత ప్రాంతమైన యానంలో నేటి నుంచి 144 సెక్షన్ నియోజవర్గంలో అమలులో ఉంటుందని ప్రాంతీయ పరిపాలనాధికారి శివరాజ్ మేన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సెక్షన్ అమలులో ఉండగా నలుగురు కంటే ఎక్కువ గుమిగూడి ఉండరాదని తెలిపారు. ఈ సెక్షన్ అతిక్రమించిన యెడల చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు రు దీనికి ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న పాలు కూరగాయలు మందుల షాపులు కిరానా తప్ప మిగిలిన వ్యాపార దుకాణాలన్నీ ఈ నెల 31వ తేదీ వరకు మూసివేయాలని మున్సిపల్ కమిషనర్ జి గౌరీ సరోజ షాపుల యజమానులకు ఆదేశాలు జారీ చేశారు తెలిపిన దుకాణాల వద్ద ఒకరిద్దరు కంటే ఎక్కువగా ఉండరాదని ఆదేశాలలో పేర్కొన్నారు. దీన్ని అతిక్రమించిన యెడల కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**O.S.394/2019**
**Between**
**Bevara Gana Prasada Rao ...Plaintiff**
**and**
**Tirukoti Rajya Lakshmi and two others ...Defendants**
To
**NOTICE**
**Tirukoti Rajya Lakshmi**
**W/o Tirukoti (late) Prasad, aged 43 years.**
**Hindu D.No: 8-39/19/2, Block-I, Sriramnagar,**
**Gopalapatnam, Visakhapatnam - 530 027**
**2. Tirukoti Rakesh,**
**S/o Tirukoti (late) Prasad, aged 24 years, Hindu, rest-do-**
**3.Tirukoti Rajesh, S/o Tirukoti (late) Prasad,**
**aged 21 years, Hindu, rest-do-**
Please take notice that the above Suit/matter/case was filed by the Plaintiff against you. The above Honourable Court ordered notice for your appearance on **13-4-2020 at 10.30 am,** before the said Court and if you failed to appear, the matter will be heard and decided in your absence.
**CH.VENKATESWARA RAO,**
**CH.V.S.N.MURTHY & CH.SAI JAI SHANKAR**
**Advocates, Plot No:D-19, Chunduru Street,**
**VUDA Layout, Kapuluppada-531163,**
**Bheemunipatnam Mandalam, Visakhapatnam District.**
**Cell: 9849331663, 9885182515 & 9866271545**

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**I.A.996/2019 in O.S.394/2019**
Between
Bevara Gana Prasada Rao ...Petitioner/Plaintiff
and
Tirukoti Rajya Lakshmi and two others
...Respondents/Defendants
**To**
**NOTICE**
**Tirukoti Rajya Lakshmi W/o Tirukoti (late) Prasad, aged 43 years, Hindu D.No. 8-39/19/2, Block-I Sriramnagar, Gopalapatnam, Visakhapatnam-530027.**
**2.Tirukoti Rakesh, S/o Tirukoti (late) Prasad, aged 24 years, Hindu, rest-do-**
**3.Tirukoti Rajesh, S/o Tirukoti (late) Prasad, aged 21 years, Hindu, rest-do-**
Please take notice that the above Petition was filed by the Petitioner against you. The above Honourable Court ordered notice for your appearance on **13-4-2020 at 10.30 a.m.** before the said Court and if you failed to appear, the matter will be heard and decided in your absence.
**CH.VENKATESWARA RAO**
**CH.V.S.N.MURTHY & CH.SAI JAI SHANKAR**
**Advocates, Plot No D-19, Chunduru Street,**
**VUDA Layout, Kapuluppada-531163**
**Bheemunipatnam Mandalam, Visakhapatnam District.**
**Cell: 9849331663, 9885182515 & 9866271545**

**HG:- 31.03.2020**
**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS AT VIZIANAGARAM**
**ARBITRATION CLAIM PETITION NO.12/2019**
**BETWEEN :**
M/S Sunray Chits Pvt Ltd, Vizianagaram, Rep by its Foreman. ........ **DISPUTANT**
**VERSUS**
**SUBSCRIBER**
Meesala Narayana rao and others
**GUARANTORS**
Op3 Jadey Suresh, S/o J.Markendeyulu, Hindu, aged about 39 years, business, R/o D.No.2-2-14, Haji Shariff Street, Vizianagaram.
........ **OPPONENTS**
**NOTICE**
Whereas the above named claimant has instituted a claim petition against you for recovery of money and you are hereby informed this notice to appear before the arbitrator in person duly instructed and able to answer all material questions relating to the above claim on the **31st** day of **March, 2020** at **2.30 P.M** toanswer the claim and as the day fixed for your appearance is appointed for the disposal of the claim you must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to rely to support of your defence.
Take notice that in default of your appearance on the day above mentioned, the claim will be heard and determined in your absence. This is notice to you for your appearance failing this matter will be decided on the material and documentary evidence available in file.
Given under my hand and the seal of the Arbitrator, this 02nd day of March, 2020. At Vizianagaram.
**Address of the Arbitrator:**
**The Deputy Registrar of Chits,**
**Olo District Registrar's Office,**
**Kotha agraharam, 1st Line,**
**Vizianagaram.**
**DEPUTY REGISTRAR OF CHITS**
**VIZIANAGARAM**

# వృద్ధురాలు అదృశ్యం



భీమునిపట్నం : వృద్ధ మహిళ అదృశ్యమయినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. భీమిలి ఎస్.ఐ ప్రసాద్ ఇచ్చిన వివరాలు ప్రకారం భీమిలి మండలం లోని, లక్ష్మీ పురం గ్రామానికి చెందిన కనకల అచ్చమ్మ (80) గురువారం తెల్లవారుజాము నుంచి కనబడడం లేదని, బంధువులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమెకు గత వారం నుంచి మతిస్థిమితం లేదనీ, మందులు వాడుతున్నట్లు చెప్పారని , కాగా గురువారం తెల్లవారు జామున 2గంటల నుంచి ఈమె కనబడడం లేదని,ఆమె నాచు రంగు చీర ధరించి ఉన్నట్లు చెప్పారు. బంధువులు ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు. ఈమె ఆచూకీ తెలిసినట్లయిన 9949346397, 7842223999 నంబర్లకు ఫోన్ చేయవలసిందిగా వారు కోరినట్లు ఆయన తెలిపారు.

# చోడవరంలో తిమ్మనపాలెం యువకుడు అనుమానాస్పద మృతి

## పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ట్రైనీ డిఎస్.పి రవి కిరణ్



నక్కరాజు దుర్గా ప్రసాద్ (ఫైల్)



అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్న నక్కరాజు దుర్గా ప్రసాద్

చోడవరం : మండలంలోని తిమ్మనపాలెం గ్రామానికి చెందిన యువకుడు నక్క రాజు దుర్గా ప్రసాద్ (21) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతికి సంబంధించి చోడవరం పోలీసులు, కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. తిమ్మనపాలెంకు చెందిన దుర్గా ప్రసాద్ స్థానికంగా వ్యవసాయపనులు చేయడంతో పాటు వివాహ వేడుకల సమయంలో లైటింగ్ పనులు చేస్తుండే వాడు. రోజూలాగే బుధవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటి నుంచి బయలు దేరాడు. గురువారం ఉదయం చోడవరం కోపరేటివ్ కోలనీ వెంకటేశ్వర కళ్యాణ మండపం వద్ద అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందడంపై పోలీసులకు సమాచారం రావడంతో ట్రైనీ డి.ఎస్.పి రవి కుమార్, ఎస్.ఐ, లక్ష్మీనారాయణ హుటాహుటిన ఘటానా స్థలికి చేరుకుని మృతుని వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాఛారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టు మార్టంకు తరలించారు. కాగా దుర్గా ప్రసాద్ అందరితో సరదాగా ఉండటంతో పాటు తన తల్లి ఈశ్వరమ్మ, తమ్ముడు ఈశ్వరరావుకు చేదోడువాదోడుగా ఉంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అందివచ్చిన కుమారుడు ఇలా మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు, గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# అనంతగిరిలో భారీ వర్షాలకు
# పెద్దూరు వంతెన సామాగ్రి కొట్టుకుపోయిన గెడ్డ



వర్షానికి బ్రిడ్జి నిర్మాణ సామాగ్రి కొట్టుకుపోయిన అనంతగిరి పెద్ద ఊరుగడ్డ

అనంతగిరి : మండల కేంద్రంలో గురువారం మధ్యాహ్నాం నుండి భారీ వర్షం పడటంతో అనంతగిరి పెద్దూరు గ్రామంలో నిర్మిస్తున్న బ్రిడ్జ్ వంతెన సామాగ్రిని గడ్డ కొట్టుకుపోయింది ఎగువప్రాంతం వర్షం పడటంతో గడ్డ తీవ్రంగా ప్రవహించింది సుమారుగా మూడు గంటలు ఏకధాటిగా కుండపోత వర్షం పడటంతో గడ్డ తీవ్రస్థాయిలో వచ్చింది వంతెన పనులుమధ్య లో ఉన్న సామాగ్రి ని గడ్డ కొట్టుకొని పోయింది ఈ రహదారి మీదుగా సుమారుగా ఎనిమిది గ్రామాల గిరిజనులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు.

# రూ.600 కోట్లతో జిల్లాలో అభివృద్ధి పనులు

**- ప్రస్తుతం రూ. 51 కోట్లతో పనులు జరుగుతున్నాయి - 2 కోట్ల 24 లక్షల పనిదినాలు పూర్తి చేయడమే లక్ష్యం**

**- వంద రోజులు పని దినాలు కల్పించడంలో రాష్ట్రంలో రెండో స్థానం - జిల్లా ఎంజిఎన్ఆర్ జిఎస్ అదనపు పథక సంచాలకులు మల్లికార్జునరావు**



దేవరాపల్లి : జిల్లాలోని గ్రామ సచివాలయాలు, సీసీ డ్రైనేజీలు, సిసి రోడ్లు, పాఠశాలల కాంపౌండ్ వాల్, హౌస్ సైట్ల నిర్మాణ పనులకు జిల్లాలో సుమారుగా రూ. 600 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జిల్లా ఎంజిఎన్ఆర్ జిఎస్ అదనపు పథక సంచాలకులు డి. వి. మల్లికార్జున రావు అన్నారు. దేవరాపల్లి వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వందరోజుల పని కల్పించడమే లక్ష్యంగా జిల్లాలో 2 కోట్ల 24 లక్షల పనిదినాలు కల్పించాల్సి ఉండగా ప్రస్తుతానికి ఒక లక్షా 90వేల పని దినాలు పూర్తిచేశామని, వంద రోజులు పని దినాలు 54 వేల కుటుంబాలకు కల్పించడంలో రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచారని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి మిగిలిన పని దినాలు కూడా పూర్తి చేస్తామని అన్నారు. వేతనాల రూపంలో రూ. 380 కోట్లు, అలాగే మెటీరియల్ రూపంలో రూ. 165 కోట్లు రూపాయలను ఖర్చు చేశామన్నారు.జిల్లాలో జరుగుతున్న అభివ ృద్ధి పనులు: జిల్లాలో 734 గ్రామ సచివాలయం నిర్మాణానికి గాను 712 సచివాలయాలు నిర్మాణ పనులు రూ. 12 కోట్లతో జరుగుతున్నాయని అన్నారు. అలాగే సిసి డ్రైన్లు 2116 పనులకు గాను1645 పనులు 14 కోట్ల రూపాయలతో జరుగుతున్నాయని, హౌస్ సైట్లు 682గాను 558 హౌస్ సైట్లు పనులు రూ. 3 కోట్లతో పనులు జరుగుతున్నాయి, సీసీ రోడ్లు నాలుగు వేల మూడు వందల ముప్పై తొమ్మిది పనులకు గాను 3220 పనులు రూ. 10 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయి, పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు1414 గాను 989 పనులు రూ.12 కోట్ల రూపాయలతో జరుగుతున్నాయన్నారు. కరువు నివారణే లక్ష్యం: ప్రతి జాబ్ కార్డు దారునికి వంద రోజులు పని కల్పించడమే లక్ష్యంగా రాష్ట్రంలో రెండో స్థానంలో ఉన్నామని జిల్లాలో 39 వేల శ్రమశక్తి సంఘాలకు ఉన్నాయని ఇందులో ఆరు లక్షల 50 వేల మంది కూలీలు పని కల్పిస్తున్నామని, ప్రస్తుతం 22 వేల 354 గ్రూపులు పని చేస్తున్నారని, రోజుకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లక్ష 30 వేల మంది పనిచేస్తున్నారు. ఐదు నెలలపాటు వేసవి భత్యం: వేసవికాలం దృష్ట్యా ఫిబ్రవరిలో 20 శాతం, మార్చిలో 25 శాతం, ఏప్రిల్ 30 శాతం, మే లో 30 శాతం, జూన్ లో 20 శాతం, చొప్పున వేసవి అల వెన్నులు కూలీలకు అందిస్తున్నామని, దీనివలన పనివేళలో కొంత విశ్రాంతి లభిస్తుందని తెలిపారు. దేవరాపల్లి లో పనులు ఇలా: మండలంలో 1385 కుటుంబాలకు వంద రోజులు పని దినాలు కల్పించాల్సి ఉండగా 272 కుటుంబాలకు వందరోజుల పని దినాలు పూర్తి చేశారు. మూడు లక్షల అరవై నాలుగు వేలు పనిదినాలు లక్ష్యంగా 3లక్షల 7వేల పనులు పూర్తి చేశారు. మండలంలో 723 గ్రూపులు గాను 7700 మంది కుటుంబాలు గాను 12300 మంది కూలీలు ఉన్నారన్నారు. ప్రస్తుతం 397 గ్రూపులు పనిచేస్తున్నాయని రోజుకు 2,500 మంది కూలీలు పని చేస్తున్నారన్నారు.

# సమూహాలుగా వీధుల్లో తిరగడం చాలా ప్రమాదకరం

## జోనల్ కమిషనర్ సి.హెచ్.గోవిందరావు



భీమునిపట్నం : భీమిలి జోనల్ ఏరియాలో గల ప్రజలకు కరోనా వైరస్ ప్రపంచవ్యాప్తంగా ప్రబలుతున్న కారణంగా ప్రజలు అధికంగా ఉండే కాకుండా సమూహాలుగా వీధుల్లో తిరగడం చాలా ప్రమాదకరమని మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ భారత ప్రభుత్వం వారు ఆదేశాల మేరకు ప్రజలందరూ ఎటువంటి ప్రయాణాలు కానీ పండగలలో పాల్గొనడం హానికరమని జోనల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావు మరియు స్టేషన్ హౌస్ ఆఫీసర్ జి శ్రీనివాస్ లు తెలియజేశారు. ఉగాది సందర్భంగా భీమిలి గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలు ఈ నెల 22 నుంచి 25 వరకు జరుగుతున్న సందర్భంగా చుట్టుపక్కల ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా ఎక్కువమంది ప్రజలు పాల్గొనే అవకాశం కలదు పంది పై అతివేగంగా కరోనా వైరస్ వ్యాప్తి చెందడానికి అవకాశం ఉన్నది కావున ప్రజలు పై తెలిపిన పండుగ తేదీలలో జనాలు సమూహంగా చేసే కార్యక్రమాలకు దూరంగా ఉండవలసిందిగా అమ్మవారి పూజలు తమతమ ఇళ్ళ యందు మాత్రమే చేసుకోవాల్సిందిగా ఇటువంటి ఊరేగింపులో రకరకాల నేల వేషాల్లో ప్రజలు సమూహాలుగా పాల్గొన వద్దని తెలియజేశారు.

# ద్వైపాక్షిక చికిత్స హిప్ ఆర్థ్రోస్కోపి ఒక వినూత్న విధానం



డా.అబ్దుల్.డి.ఖాన్

విశాఖసిటీ : వైద్యరంగంలో ద్వైపాక్షిక చికిత్సా హిప్ ఆర్థ్రోస్కోపి అనే ఒక వినూత్న విధానాన్ని అపోలో హాస్పిటల్స్ విశాఖపట్నం వారు డా.అబ్దుల్.డి.ఖాన్ ఆధ్వర్యంలో విజయవంతంగా మార్చి 17వతేదీన నిర్వహించడం జరిగింది. ఇది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చేసిన మొదటి శస్త్ర చికిత్సగా పేర్కొనవచ్చు.

డా.అబ్దుల్.డి.ఖాన్ మాట్లాడుతూ అపోలోలో ఒక 25 సం॥రాల మహిళ దీర్ఘకాలిక తుంటి నొప్పితో అడ్మిట్ అవ్వడం జరిగింది. ఆమె గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన తుంటి నొప్పితో బాధపడుతూ, తన రోజువారీ పనులను సైతం చేయలేకపోయేది. మొదటిగా ఆమెకు ఎక్స్‌రే మరియు ఎంఆర్ఐ స్కాన్‌లను చేసి ఫీమోరల్ హెడ్స్‌కి అవాస్కులర్ నెక్రోసిస్ ఉందని నిర్ధారించడం జరిగింది.

ఇదివరకు ఆమెకు వివిధ సర్జరీలు జరగడం వలన ఆమె సమస్య ఎంతో జఠిలమైనది. అయినప్పటికీ డా.అబ్దుల్.డి.ఖాన్ తన విస్తారమైన అనుభవంతో మరియు అపోలో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బైలేటరల్ థెరపిక్ హిప్ ఆర్థ్రోస్కోపీ అనే నూతన విధానంలో కనిష్ట ఇన్వాసిస్ టెక్నాలజీ ద్వారా రెండు తొడలలో చిన్న కోత చేయడం ద్వారా చనిపోయిన ఎముక కణజాలాన్ని తొలగించి, ఆమె కటి ఎముక నుండి పొందిన మూల కణాలతో భర్తీ చేయడం ద్వారా శస్త్ర చికిత్సను విజయవంతం చేయడమే కాకుండా ఆమె జీవితంలో నూతన సంతోషాన్ని ప్రసాదించడం జరిగింది.

ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నారు. ఆమె కుటుంబ సభ్యులు అపోలోల యాజమాన్యానికి, వైద్య బృందానికి ముఖ్యంగా డా.అబ్దుల్.డి.ఖాన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారిని పొలిమేర చాటింపు మహోత్సవం



భీమునిపట్నం : శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ మహోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం ఐదు నుంచి నూకాలమ్మ అమ్మ వారిని పొలిమేరకు తీసు కొని వెళ్ళారు. ముందుగా అమ్మ వారిని చదును పట్టు దగ్గర వున్న గరగను పొలిమేరకు చిన్న బజార్, కిటిన్ పేట, బ్యాంకు కాలనీ, కుమ్మరి పాలెం మీదుగా తీసుకొని వెళ్ళి చిన్న బజార్ కర్రోతు కుటుంబ సభ్యుల ఇంటివద్ద ఉదయం నుంచి అమ్మవారికి పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆరుగంటలకు బీమిలి పురవీదుల్లో మేళతాళాలతో ఊరేగించి రాత్రి తొమ్మిది గంటలకు చదును పట్టుకి తీసుకొని వస్తారు.

ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు చౌదరి సత్యరాజు, నూక వెంకటేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వాసుపల్లి ఎల్లాజీ (రంగ) ప్రధాన కార్యదర్శి అప్పి కొండ. అప్పల నాయుడు, కోశాధికారి ఎచ్చెర్ల హరి, ఉత్సవ కమిటీ సభ్యులు కె.ముత్యాలరావు, కె.రమణ బాబు, ఆర్.నరసింగరావు ఎం.లక్ష్మణ, వి.కొండబాబు, ప్రగడ చంటి, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరోనా పై విస్తృత తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న శివరాజ్ మీనా

యానాం : ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వైరస్ కారణముగా కేంద్రపాలిత ప్రాంతమైన యానాంలో ముందస్తు నివారణ చర్యలో భాగంగా అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు గురువారం నియోజకవర్గంలో గల వైరస్ నివారణ కొరకు ఏర్పాటుచేసిన చెక్ పోస్టులను ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా, ఎస్పీ భక్తవత్సలం తదితర అధికారులు చెక్ పోస్టులను తనిఖీ చేసి పోస్ట్ లో గల సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా మద్యం షాపులు హోటల్స్ లాడ్జిలు తదితర వాటిని తనిఖీ చేపట్టారు. ప్రధాన కూడళ్లలో జన సమూహం ఉండకుండా పోలీస్ సిబ్బందికి సూచించారు. సాయంత్రం కేరళ నుంచి వచ్చిన యూ కె నగర్ గ్రామానికి చెందిన బొమ్మ రామకృష్ణ కుమారుడు కిరణ్ కుమార్ ను అతని గృహానికి వెళ్లి స్క్రీనింగ్ టెస్ట్ చేశారు. అనంతరం కరోనా వైరస్ పై అవగాహన కల్పించి పలు జాగ్రత్తలు సూచించారు. కేరళ, మధ్యప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన వారిని ప్రభుత్వ అతిథి గృహం లో అబ్జర్వేషన్లో ఉండాలని సూచించారు. అదేవిధంగా గా పోలీస్ ఆశా వర్కర్లు ఇంటింటా ఈ వ్యాధిపై సర్వే నిర్వహి స్తున్నారు.

ప్రధాన కూడలిలో పోలీసులు నివారణ చర్యలకు సంబంధించి ఈ ఫ్లెక్సీలను, చెక్ పోస్టుల వద్ద బస్టాండ్‌లో చేతులు శుభ్రం చేసుకోవడానికి ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి డిడి కాశీ సత్యనారాయణ వైరస్ నోడల్ అధికారి సత్యనారాయణ జి సత్య నారాయణ సి ఐ సిఐ శివ గణేష్ ట్రాఫిక్ ఎస్ఐ ఆల్ఫా రాజ్ పాల్గొన్నారు.

# జనకళ్యాణికారి యోజన ప్రచార అభయన్ రాష్ట్ర కార్యదర్శిగా వెంకటరమణ



నాతవరం : ప్రధానమంత్రి జనకళ్యాణికారి యోజన ప్రచార అభియాన్ రాష్ట్ర కార్యదర్శిగా లాలం వెంకట రమణను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు నత్యనారాయణరాజు నియామక పత్రాన్ని అందజేసినట్లు బిజెపి నాయ కులు తెలిపారు. వెంకటరమణ బిజెపి నాతవరం మండల శాఖ అధ్యక్షుడిగా, పార్టీ రాష్ట్ర మెడికల్ కన్వీనర్‌గా ఉన్నారు. స్వచ్ఛభారత్, మేక్ ఇన్ ఇండియా, జీవన్‌సుకన్య, కిసాన్ సమాన్ యోజన తదితర ప్రచార బాధ్యతలు చేపట్టనున్నారు.

# కరోనా వైరస్ నిధులు సద్వినియోగం చేయాలి అన్నాడిఎంకే కార్యధర్శి మంచల

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైనా యానాం నియోజకవరంలో కరోనా వైరస్ నివారణకోసం మంజూరు చేసిన కోట్లాది రూపాయల నిధులలను సిద్వినియోగం చేయ్యలని అన్నాడిఎంకే యానాంశాఖ కార్యదర్శి మంచల సత్యసాయికుమార్ అన్నారు. యానాం ప్రజలకు అత్యవసరం అయినటువంటి ఐసియు, వెంటిలేటరును శాశ్వత ప్రాతిపతికన ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయ్యలని అన్నారు. అదేవిదంగా ఆసుపత్రిలో సిటీ, ఎక్సరే యూనిట్లను ఆధునీకరించాలని, కరోనా నిర్బంధ కేంద్రన్ని యానాం ఊరిమద్యలో ఒకటేశ్వరస్వామి ఆలయం వద్ద నుండి ఇండోర్ స్టేడియంకు మార్చలని కోరుతు ప్రకటనలో పేర్కొన్నారు.



మాధవధార 50వ వార్డులో బడ్జెట్ ప్రింటింగ్ షాప్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ పి.సునీత, నంబళ్ల రాజేష్, రాము, 50వవార్డు కార్పొరేటర్ అభ్యర్థి వావిళపల్లి ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు.

# ఒకటి నుంచి మండల స్థాయి వాలీబాల్ పోటీలు

గొలుగొండ : వచ్చే నెల 14న జరిగే అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలో పేటమాలపల్లి గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జైభీమ్ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చే నెల 1నుంచి 12వరకు ఈ పోటీలు నిర్వహిస్తామని, ఆసక్తి గల యువకులు 9000662955 నెంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

# సత్యదేవుని సన్నిధిలో కరోనా ఎఫెక్ట్ దృష్ట్యా ఆర్జిత సేవలు రద్దు - ఈవో త్రినాధరావు

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరంలో యావత్తు ప్రపంచాన్నే గడగడలాడిస్తున్న కరోనా వైరస్ రత్నాద్రివాసుడైన శ్రీ సత్యదేవునికి కూడా ఈ కరోనా వైరస్ ముప్పు తప్పలేదు.కరోనా వైరస్ ప్రభావంతో ముందస్తు నివారణ చర్యలలో భాగంగా గురువారం నుంచి కొండపై జరిగే స్వామివారి వ్రతాలు, నిత్య కళ్యాణాలతో పాటు ఆయుష్యహోమం, సహస్రదీపాలంకరణ తదితర ఆర్జిత సేవలు సైతం మూడువారాలు పాటు నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో వేంద్ర.త్రినాధరావు పత్రికా విలేఖరుల సమావేశంలో తెలిపారు. గురువారం ఆయన ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కరోనాపై దేవస్థానం తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఆ ప్రకారం రాష్ట్ర దేవాదాయశాఖ అధికారుల ఆదేశాలతో పాటు వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సమన్వయంతో చేసిన సూచనలను తూ.చ తప్పకుండా పాటిస్తామన్నారు. ఇందులో భాగంగా అన్నవరం దేవస్థానంకు ప్రత్యేక నోడల్ అధికారిగా అదనపు డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రమేష్ ను నియమించారని ఆయనతో కలిసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముఖ్యంగా రత్నగిరిపై ప్రత్యేకంగా ఒక మెడికల్ క్యాంపస్ ఏర్పాటుచేస్తామని,కొండ దిగువ నుంచి కొండపైకి వచ్చే మార్గాలలో మూడుచోట్ల డిజిటల్ థర్మల్ గన్ పరీక్షలు ఏర్పాటు చేసి భక్తులను పూర్తిగా పరీక్షించిన తరువాత మాత్రమే కొండపైకి అనుమతిస్తామని చెప్పారు. కొండపైకి వచ్చే మెట్లమార్గం, టోల్ గేటతెలిపారు. పూర్తిగా భక్తులను స్కాన్ చేసిన తరువాత అనుమానమున్న వారిని 104 వాహనం ద్వారా చికిత్సకు తరలిస్తామన్నారు. క్యూలైన్లలో భక్తులకు,భక్తులకు మధ్య ఒకొక్కరికి మూడు అడుగుల దూరం ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా వచ్చే మూడువారాలు పూర్తిగా స్వామివారికి నిర్వహించే నిత్య కార్యక్రమాలు, వ్రతాలు, కళ్యాణాలు, ఆర్జితసేవలను నిలిపివేస్తా మన్నారు. అంతరాలయ దర్శనాలను కూడా పూర్తిగా నిలిపివేసి కేవలం సామాన్య దర్శనాలకు మాత్రమే భక్తులను అనుమతిస్తామని తెలిపారు. స్వామివారికి చేసే నిత్యసేవలను కేవలం వైదికకమిటీ మాత్రమే చేపడుతుందని అన్నారు. ప్రతీరోజూ నిర్వహించే అన్నదానం కూడా నిలుపుదల చేసి ఆ స్థానంలో ప్యాక్ చేసిన పులిహోర,దద్యోజనం, సాంబార్ రైస్ పంపిణీ చేయడానికి ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా కేశఖండన కూడా నిలిపివేస్తామన్నారు. అదనపు శానిటరీ సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలు శుభ్రంచేయడంతో పాటు వచ్చిన ప్రతీ భక్తునికి శానిటైజర్ ఏర్పాటు చేస్తామన్నారు.త్వరలో జరగబోయే ఉగాది, శ్రీరామనవమి కార్యక్రమాలను సైతం తగిన జాగ్రత్తలతో తక్కువ మంది భక్తులతో మాత్రమే నిర్వహిస్తామని తెలిపారు.కరోనా ప్రభావంపై ఇప్పటికే దేవస్థానంపై పూర్తిస్థాయిలో ప్రచారం చేస్తున్నామని,తమకు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఇవే నిబంధనలు కొనసాగిస్తామన్నారు.



ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు కర్రి.భామిరెడ్డి, చాగంటి.వెంకట సూర్యనారాయణ, వాసిరెడ్డి. జగన్నాధం మరియు సహాయ కమీషనర్ రమేష్ బాబు,పిఆర్వో కొండలరావు తదితరులు పాల్గొన్నారు.



గ్రేటర్ విశాఖ 26వ వార్డు బోరావారి వీధిలో మంచినీటి సమస్యను గుర్తించి జివిఎంసి అధికారులతో మాట్లాడి మంచినీటి ట్యాంకులను కాలనీ వాసులకు ఏర్పాటు చేస్తున్న 26వ వార్డు వైఎస్ఆర్ సీపీ కార్పొరేట్ అభ్యర్థి పీలా వెంకట లక్ష్మి

# సాయిబాబా దేవాలయం నిర్మాణం పనులకు శంకుస్థాపన

గాజువాక : జివిఎంసి పరిధి 86వ వార్డు కాశీపాలెం ప్రజలు వేచి చూస్తున్న సాయిబాబ మందిరం నిర్మాణం పనులకు శంఖుస్థాపన చేసారు. వైసీపి నేత దామా సుబ్బరావు, ఉదయం గ్రామస్థుల సమక్షంలో ఆలయం భూమి పూజా కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా వైసీపి నేత దామ సుబ్బారావు మాట్లాడుతూ 86వ వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమలు మొదలు పెట్టామని వాటిని త్వరగతిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వైసీపీ నాయకులు దామా సుబ్బరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ బాబు, రామచంద్రరాజు, చేగొంటి శ్రీను, రాజు, లక్ష్మి, ఇంద్రా, మీనాక్షీ, అన్నపూర్ణ, అనిల్ , వెంకటమ్మ తదితరులు పాల్గున్నారు.



# ఖాతాదారులకు అందుబాటులో ఎస్‌బిఐ 22వ ఎఇటిఎం ప్రారంభం



అమలాపురం: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖాతాదారులకు అన్ని రకాలుగా సేవలు అందించేందుకు ముందంజలో ఉందని, ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఎటిఎంలు, ప్రైవేట్ పాయింట్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ వేమూరి నరసింహమూర్తి తెలిపారు. స్థానిక ముమ్మిడివరం గేటు సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన 22వ ఎటిఎం మిషన్‌ను ఆయన గురువారం ప్రారంభించారు. మెయిన్ బ్రాంచి ఎదురుగా ఉన్న ఖాతాదారుల సేవా కేంద్రంలో పాస్‌బుక్ ప్రింటింగ్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అమలాపురం మెయిన్‌బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఎవివిఎస్ ప్రకాషరావు ఆధ్వర్యంలో వీటిని ప్రారంభించారు. ఖాతాదారులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని నరసింహమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్స్ అసోసియేషన్ రీజనల్ సెక్రటరీ చిక్కం ప్రసాద్, బ్రాంచ్ సిబ్బంది, ఖాతారులు తదితరులు పాల్గొన్నారు.

# హోమియో ఫిల్స్ పంపిణీ



అమలాపురం: అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామంలో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తగా హోమియో ఫిల్స్ పంపిణీ చేసి అవగాహన సదస్సును నిర్వహించినట్లు గ్రామ సచివాలయ కార్యదర్శి జిఎస్ నారాయణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవోపేతంగా మహావైకుంఠనారాయణ యాగ పూర్ణాహుతి కార్యక్రమం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో దేవస్థానం వారి ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న చతుర్వేద హవన సహిత పంచాయతన పూర్వక త్రిపాద్విభుతి మహావైకుంఠనారాయణ యాగం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.ఈ మహావైకుంఠ నారాయణ యాగం ఆఖరి రోజు కావడంతో గురువారం వేద పండితులు,రుత్వికులు,వ్రత పురోహితులు విశేష పూజలు,యాగాలు,హోమాలు నిర్వహించిన అనంతరం ఉదయం 11 గంటలకు పూర్ణాహుతి గావించి మహావైకుంఠనారాయణ యాగము నకు స్వస్తి పలికారు.ఈ మహావైకుంఠ నారాయణ పూర్ణాహుతి కార్యక్రమంలో దేవస్థానం



ఈవో వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్,ఏసి రమేష్ బాబు,ఏఈవో ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదములు పంపిణీ చేసారు.

# హానర్ ల్యాబ్ క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో ఉద్యోగాలు సాధించిన ఆదిత్య ఎమ్.ఎస్సీ విద్యార్థులు



కాకినాడ: స్థానిక ఆదిత్య పీ.జి కళాశాల ఎమ్.ఎస్సీ ఆర్గానిక్, ఎనలెటికల్ కెమిస్ట్రీ విద్యార్థులు పూణెకు చెందిన హానర్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో చక్కని ప్రతిభ కనబరచి 25మంది ఉద్యోగాలు సాధించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు. పూణెకు చెందిన హానర్ సంస్థ క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించగా కెమిస్ట్రీ విద్యార్థులు పాల్గొన్న ఈ ఇంటర్వ్యూలలో ఆదిత్య పీ.జి కళాశాలలలో ఎమ్.ఎస్సీ ఆర్గానిక్, ఎనలెటికల్ చదువుతున్న 25మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని డా॥బి.ఇ.వి.ఎల్.నాయుడు తెలియజేశారు. హానర్ సంస్థ హెచ్.ఆర్. ప్రతినిధి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూలలో పీ.జి అర్హతతో క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అజొరెన్స్ మరియు ప్రొడెక్షన్ ఉద్యోగాలకు ఎంపికైన ఈ విద్యార్థులకు 1,92,000 రూపాయల వార్షిక వేతనంతో పాటు ఉచిత ప్రయాణ మరియు వసతి సధుపాయాలు కల్పిస్తామని తెలియజేసారు. ఈ సందర్భంగా డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు నాయుడు మాట్లాడుతూ ఆదిత్య కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులే కాకుండా పీ.జి చేస్తున్న విద్యార్థులు కూడా క్యాంపస్ ఇంటర్వ్యూలలో చక్కని ప్రతిభ కనబరచి ఉద్యోగాలకు ఎంపిక కావడం చాలా ఆనందమని అన్నారు.ఆదిత్య విద్యార్థులకు ప్రత్యేకంగా అందిస్తున్న క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ఎంతగానో ఉపకరించిందని ఎంపికైన విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా॥ నల్లమిల్లి శేషారెడ్డి ,సెక్రటరీ నల్లమిల్లి కృష్ణ దీపక్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.ఎల్.నాయుడు , ఆదిత్య డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ రసాయన శాస్త్ర శాఖాధిపతి కె.సురేష్ అధ్యాపకులు కె.నాగు మరియు కళాశాల అధ్యాపక బృందం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి

## జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగరాజు

కాకినాడ: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగరాజు గురువారం నాడు విశ్వవిద్యాలయ అధికారులతో సమీక్ష నిర్వహించి యూనివర్శిటీకు, క్యాంపస్ కాలేజీలకు మరియు అనుబంధ కళాశాలలకు ది.19.03.2020 నుండి ది.31.03.2020 వరకు శెలవులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను వసతి గృహాలు ఖాళీ చేసి వారి ఇళ్ల వద్దనే ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిందిగా సూచించారు. యుసిఇకె, యుసిఇవి, యుసిఇఎన్ మరియు అనుబంధ కళాశాలలకు సంబంధించి ఈనెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు జరగబోయే అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లుగా తెలిపి పరీక్ష నిర్వహించే తేదీలను తదుపరి వెబ్‌సైట్ ద్వారా ప్రకటిస్తామన్నారు. పరీక్షల విభాగం (ఎగ్జామ్ సెక్షన్)నకు సంబంధించిన అన్ని సేవలను వాయిదా వేస్తున్నట్లుగా తెలిపారు.

అలాగే యూనివర్శిటీలోని గ్రంథాలయం, ఇండోర్ స్టేడియం, అవుట్‌డోర్ స్టేడియం, షటిల్ కోర్టు మరియు జిమ్‌ను మూసివేయవలసినదిగా సూచించారు. జెఎన్‌టియుకెలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణా తరగతులు మరియు క్రీడలను వాయిదా వేస్తున్నట్లుగా ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.జి.వి.ఆర్.ప్రసాదరాజు, రిజిస్ట్రార్ ప్రొ.సిహెచ్.సత్యనారాయణ, ఓఎస్‌డి ప్రొ.వి.రవీంద్రనాధ్, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరోనా వైరస్‌పై అవగాహన సదస్సు





అన్నవరం/ప్రత్తిపాడు: తూ.గొ.జిల్లా ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరోనా వైరస్ గురువారం పై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బుగత.శివ మాట్లాడుతూ ప్రపంచ దేశంలోనే కరోనా వైరస్ విస్తరిస్తున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు, హైకోర్టు ఆజ్ఞలను అనుసరిస్తూ బెయిల్ పిటిషన్లు మరియు అత్యవసర కేసులు తప్ప మిగిలిన కేసులలో కక్షిదార్లు వ్యక్తిగత హాజరు మినహాయింపు ఉందని, కరోనా వైరస్ విస్తరించకూడా తగిన జాగ్రత్తలు కోసం కక్షిదారులు గుంపులుగా కోర్టుకి హాజరు కావాల్సిన అవసరం లేదని,ఈ విషయాలు న్యాయవాదులు కక్షిదారులకి తెలియచేయాలని, కక్షిదారులు కూడా ఈ విషయాలు గుర్తించి కరోనా వైరస్ నివారణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కొల్ల.వీర్రాజు, బార్ ట్రెజరర్ ఆర్. వెంకటరావు,కల్చరల్ సెక్రెటరీ మధు,లేడీ రిప్రెజెంటేటివ్ శ్రీమతి దేవి,పిల్లి. బలరాముడు, రాజాల చిట్టిబాబు,హరిబాబు,బి. నరసింహం, అకాశపు మల్లేశ్వర రావు,కె. సూర్యనారాయణ మూర్తి,వి. శివ ప్రసాద్,సుజన తదితరులు పాల్గొన్నారు.

# ఉమర్ ఆలీషా ట్రస్ట్ ఆధ్వర్యంలో కరోనా నివారణా మందు పంపిణీ

కాకినాడ: తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాకినాడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ కార్యలయంలో కరోనా వ్యాధి నిరోధక హోమియోపతి మందుల పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ డి.రాజారామ్మోహన్‌రావు పాల్గొని డా.ఉమర్ ఆలీషా ట్రస్ట్ ద్వారా ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ వ్యాధి నిరోధక మందులు పంపిణీ చేయడం హర్షనీయమన్నారు.ఈ కర్యాక్రమంలో ట్రస్ట్ కార్యకర్తలు పేరూరి సూరిబాబు, వైఎస్ఎన్. సత్యనారాయణ, వాడకట్టు రాంబాబు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొసనా త్వరగా కోలుకోవాలి

## - పూజలు నిర్వహిస్తున్న కళాకారులు

విశాఖపట్నం: ఆరు దశాబ్దాలపాటు సాంస్కృతిక రంగానికి ఎనలేని సేవలందిస్తున్న కొసనా గత ఆరు రోజులపాటు రామ్‌నగర్ సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై వైద్యసేవలు పొందుతున్నారు. ఈ నెల 14వ తేదీ రాత్రి సుమారు 8.30 గంటల ప్రాంతంలో పి.ఎం.పాలెంలోని తన ఇంటికి దగ్గరలో ఆటో బలంగా ఢీ కొట్టింది. తలకు, శరీర భాగాలకు తీవ్రగాయాలై ఆపస్మారక స్థితికి చేరుకున్నారు. ఈ ఘటన తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన పోర్టు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించగా పోర్టు హాస్పటల్ వారి సూచన మేరకు సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చేర్పించారు.

అప్పటినుంచి ఆపస్మారక స్థితిలో వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో కనీసం ఆసుపత్రివర్గాలు చెప్పకపోవడం వల్ల స్థానిక కళాకారులు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం అశీల్‌మెట్ట సంపత్ వినాయక దేవాలయంలో కళాకారులు కొసనా త్వరగా కోలుకోవాలంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు, కొసనా కల్చరల్ అకాడమీ అధ్యక్షురాలు సుశర్ల శేషమణి, కళాకారులు చెక్కా రమాదేవి, ఎస్.మీనాక్షి, ఎం.శివజ్యోతి, పి.సావిత్రి, దుర్గాప్రసన్న, వి.వి.కనకదుర్గ, పి.ఆర్. సూర్యకుమారి, వై.వి.ఎల్.దేవి, ఎం.లక్ష్మి, ఎం.సూర్యప్రకాశరావు, లతారాములుతోపాటు వివిధ కళాసంఘాల ప్రతినిధులు, కళాకారులు పెద్దఎత్తున హాజరై కొసనా ఆరోగ్యం కుదుటపడి మునుపటిలాగే కార్యక్రమాల్లో పాల్గొనాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ప్రజలందరూ పరిశుభ్రత పాటించాలి: జిల్లా కలెక్టర్ డి.మురళీధర రెడ్డి

కాకినాడ: వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య జాగ్రత్తలను పాటించి కరోనా వైరస్ దరికి చేరకుండా సమర్థవంతంగా నిరోధించాలని జిల్లా కలెక్టర్ డి.మురళీధర రెడ్డి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం కలెక్టరేట్ స్పందన సమావేశ హాలులో కరోనా వైరస్ సోకకుండా నిరోధించేందుకు చేపట్ట వలసిన జాగ్రత్తల పై కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు వైద్య, ఆరోగ్య శాఖ సహకారంతో ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డి.మురళీధర రెడ్డి హాజరై కరోనా వైరస్ వ్యాప్తి నిరోధానికి ఉద్యోగులు, ప్రజలు చేపట్టవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న కరోనా వైరస్ వ్యాప్తిని నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగా ఇంటింటి సందర్శన ద్వారా జిల్లాలో 95 శాతం ప్రజలను వైద్య,ఆరోగ్య సిబ్బంది స్క్రీనింగ్ ఇప్పటికే పూర్తి చేసారని, 21 అనుమానిత కేసులకు లాబోరేటరీలలో పరీక్షలు నిర్వహించగా అన్నిటిలో కోరోనా వైరస్ నెగెటీవ్ అని తెలిందన్నారు. విదేశాల నుండి జిల్లాకు చేరుకున్న 630 మంది వ్యక్తులందరికీ నూరు శాతం స్క్రీనింగ్ నిర్వహించామని తెలిపారు.

జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలన్నిటికీ ఈ నెల 19 నుండి 31వ తేదీ వరకూ సెలవులు ప్రకటించామన్నారు. విద్యార్థులు కరోనా వైరస్ సోకకుండా ఇంటివద్దే ఉండాలని, సెలవులలో ప్రయాణాలు చేయవద్దని ఆయన కోరారు. వేడి ఎక్కువగా ఉండే మన దేశంలో వైరస్ వ్యాపించదని, కొన్ని చిట్కాలు పాటిస్తే వైరస్ సోకదని సామాజిక మాద్యమాల్లో వస్తున్న సూచనలు శాస్త్రీయంగా నిరూపితమైనవి కావని, ప్రజలు వైద్య ఆరోగ్య శాఖ సూచించిన ఆరోగ్య జాగ్రత్తలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. చేతులను సబ్బు, శానిటైజర్ లతో తరచు శుభ్రపరచుకోవాడం, వ్యక్తుల మద్య దూరం పాటించడం, అనారోగ్య సూచనలు ఉన్నవారు ఇంటికే పరిమితమై జాగ్రత్తలను పాటించడం వైరస్ నిరోధానికి అత్యవసరమన్నారు. ప్రజలు అన్ని వేళలా మాస్కులు ధరించాల్సిన అవసరం లేదని ప్రయాణాలు చేసేపుడు, జలుబు,దగ్గు, జ్వరం వంటి లక్షణాలు కలిగిన వారు సామీప్యంలో ఉన్నపుడు వాటిని తప్పక వాడాలన్నారు. అలాగే వాడిన మాస్కులను రోడ్ల పైన, పబ్లిక్ ప్రదేశాలలో ఎక్కడపడితే అక్కడ పడేయరాదని, వాటిని సక్రమమైన పద్దతిలో డిస్పోజ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలన్నిటిలో కోరోనా వైరస్ సోకకుండా అన్ని ప్రామాణిక జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించామని, ఉద్యోగులు తప్పని సరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదు చేయాలనే నిబంధన సడలించామని తెలిపారు. అనుమానిత లక్షణాలు ఉన్న ఉద్యోగులకు సెలవు ఇచ్చి హోమ్ ఐసోలేషన్ పాటించేలా చూడాలని

జిల్లా అధికారులను కోరామన్నారు. విదేశాల నుండి జిల్లాకు వచ్చే వ్యక్తులు 28 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్ తప్పని సరిగా పాటించాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్యలకు గురికావలసి వస్తుందని తెలిపారు. కరోనా వైరస్ నియంత్రణకు ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్యలకు ప్రజలందరి నుండి ఆచరణాత్మకమైన సహకారం అవసరమని, వైద్య, ఆరోగ్య శాఖ సూచనలను ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని కోరారు. కరోనా వైరస్ నియంత్రణ చర్యలలో భాగంగా 084-2361763 హెల్ప్ లైన్ నెంబరుతో ప్రత్యేక కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని, ప్రజలు అనుమాని త లక్షణాలున్న వ్యక్తులు, విదేశాల నుండి వచ్చిన వ్యక్తుల సమాచారాన్ని ఈ కేంద్రాలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో డియంహెచ్ ఓ డా.బి.సత్యసుశీల కరోనా వైరస్ నిరోధానికి పాటించవలసిన జాగ్రత్తలను వివరించగా, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.మల్లిక్, ఎపిడమిక్స్ అధికారి డా.రవికుమార్లు చేతులు శుభ్రపరచుకోవలసిన విధానం, మాస్క్ లను ధరించే పద్ధతులను ఉద్యోగులకు, మీడియాకు వివరించారు.



ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీశ, వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరక్టర్ డా.ఎస్.వాణిశ్రీ, డిఆర్ ఓ సిహెచ్.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారదా పీఠంలో కొనసాగుతున్న విషజ్వరపీడ హర, అమృత పాశుపత యాగం

### దర్శించుకున్న ఆర్ఎస్ఎస్ నేతలు



పెందుర్తి: విశాఖ శ్రీ శారదా పీఠంలో పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి, పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి వార్ల ఆధ్వర్యంలో విషజ్వరపీడ హరయాగం, అమృత పాశుపత యాగంతో పాటుగా శ్రీ మేధా దక్షిణామూర్తి యాగం కూడా రెండవరోజు ఘనంగా నిర్వహింపబడినది. ప్రజలు, ప్రపంచం యావత్తు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని కాంక్షిస్తూ శ్రీ శారదా పీఠం నిర్వహిస్తున్న మహత్తర కార్యక్రమానికి ఈ రోజు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యదర్శి భాగయ్య పాల్గొన్నారు. అనంతరం పూజ్యస్వామి వారితో మరియు ఉత్తరాధికారితో కాసేపు ఆధ్యాత్మిక విషయాలపై చర్చించారు. పీఠప్రాంగణంలో గల సకల దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మనీలాలో చిక్కుబడ్డ విద్యార్థులను తీసుకురండి

### విదేశాంగ మంత్రికి విజయసాయి రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ: ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా విమానాశ్రయంలో మూడు రోజులుగా చిక్కుబడిపోయిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 70 మంది మెడికల్ విద్యార్థులను తక్షణమే స్వదేశానికి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేయవలసిందిగా వైఎస్సార్సీ రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి గురువారం విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. తిండి, నీరు లేకుండా కటిక నేలపై నిద్రిస్తూ మనీలా ఎయిర్‌పోర్ట్‌లో తెలుగు విద్యార్థులు పడుతున్న కష్టాలను ఆయన మంత్రికి వివరించారు. ఈ విద్యార్థులంతా మనీలాలో వైద్య విద్య అభ్యసిస్తున్నారు. కరోనా వైరస్ కారణంగా మనీలాలో విద్యా సంస్థలు మూసివేయడంతో తెలుగు రాష్ట్రాల విద్యార్థులంతా మూడు రోజుల క్రితమే మనీలా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. అయితే మనీలా ఎయిర్‌పోర్ట్ నుంచి విమానాల రాకపోకలు కూడా స్తంభించిపోవడంతో విద్యార్థులు దిక్కుతోచని స్థితిలో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలో బిక్కు బిక్కుమని గడుపుతున్నారు. ఎయిర్‌పోర్ట్ మూసివేయడంతో తినడానికి తిండి, తాగడానికి నీళ్ళు లేని దుర్భరమైన పరిస్థితుల్లో సహాయం కోసం వారంతా ఎదురుచూస్తున్నారని విజయసాయి రెడ్డి మంత్రికి వివరించారు. రవాణా వ్యవస్థ యావత్తు నిలిచిపోవడంతో వారు ఎయిర్‌పోర్ట్ నుంచి తమ హాస్టళ్ళకు వెళ్ళే పరిస్థితి కూడా లేదు. మనీలా ఎయిర్‌పోర్ట్‌లో చిక్కుబడిపోయిన 70 మంది విద్యార్థులలో 36 మంది యువతులు ఉన్నారని అన్నారు.

### దివిస్ ల్యాబ్‌తో

## గీతం అవగాహన ఒప్పందం

### ఎమ్‌ఫార్మా, ఎమ్మెస్సీ కోర్సులలో 40 మందికి దివిస్ ఫీజు చెల్లింపు



సాగర్‌నగర్: ప్రముఖ ఔషధ ఉత్పత్తి సంస్థ దివిస్ ల్యాబొరేటరీతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గురువారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ సమక్షంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి. బాలాజీ, దివిస్ ల్యాబొరేటరీ జర్నల్ మేనేజర్ వై.ఎస్.కోటేశ్వరరావు అవగాహన ఒప్పందంప సంతకాలు చేశారు.

ఈ అవగాహన కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.గణపతి, గీతం ఇనిస్టిట్యూట్ ఆప్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్‌ఫార్మా, ఎమ్మెస్సీ కోర్సులలో 40 మందికి దివిస్ ఫీజు చెల్లింపు:**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీలో ఎమ్‌ఫార్మ్ కోర్సులో ప్రవేశం పొందే 20 మంది విద్యార్థులను, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో ఎమ్మెస్సీ అనలిటికల్ కెమిస్ట్రీలో ప్రవేశం పొందే 20 మంది విద్యార్థులను ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి వారికి పూర్తి ఫీజును దివిస్ ల్యాబొరేటరీస్ సంస్థ చెల్లిస్తుందని సంస్థ జనరల్ మేనేజర్ వై.ఎస్. కోటేశ్వరరావు తెలిపారు.

ఈ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు వారి ఆసక్తిని బట్టి తమ కంపెనీలోనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని కోటేశ్వరరావు ప్రకటించారు.

## అన్ని సీట్లలోను కాంగ్రెస్ పోటీ

### మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి



విశాఖ సిటీ : కాంగ్రెస్ పార్టీ జీవీఎంసీ జరుగుతున్న ఎన్నికల్లో అన్ని వార్డుల నుంచి అభ్యర్థులను పోటీకి నిలబడినట్లు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు రమణ కుమారి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ ప్రచారం బాధ్యతలు, ప్రజలను ఎలా ఆకట్టుకోవాలి అనే అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల ప్రచారం, ప్రజలను ఎలా ఆకట్టుకోవాలి, గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించి వారి ఓట్లు అభ్యర్థించాలని కోరారు. పార్టీ ప్రచార బాధ్యతలు వార్డుల వారీగా అభ్యర్థులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించే విషయాలపై నియోజకవర్గం కోఆర్డినేటర్‌తో చర్చించారు. ఎన్నికలు వాయిదా పడడంతో తిరిగి ప్రారంభమయ్యే నాటికి పూర్తిస్థాయిలో ప్రచారం నిర్వహించే విధంగా పార్టీ క్యాడర్‌ను సన్నద్ధం చేయాలని పేడాడ రమణి కుమారి కోరారు. ఇతర పార్టీల కంటే ముందుగా కాంగ్రెస్ పార్టీయే జాబితా సిద్ధం చేసి నామినేషన్ వేయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందన్నారు. టిడిపి, వైసిపి పాలన, నాయకులు తీరు చూసి విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల మొగ్గు చూపిస్తున్నారు అన్నారు. 98 వార్డుల్లో అభ్యర్థులు పోటీలో వున్నారన్నారు. వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుస్తామని, మేయర్ ఎంపికలో తామే కీలకంగా మారుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సంకు వెంకటేశ్వరరావు, నియోజకవర్గం ఇన్‌చార్జ్‌లు గొంప గోవింద్, వజ్జిపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీని కలిసిన వైసీపీ ఎమ్మెల్యేల బృందం

విజయవాడ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు రాష్ట్ర డీజీపీ కార్యాలయానికి వెళ్లి గౌతమ్ సవాంగ్‌ను కలిసారు. ఎస్ఈసీ రమేష్ కుమార్ పేరుతో సర్క్యులేట్ చేసిన లేఖపై ఫిర్యాదు చేశారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచే కుట్రలో భాగంగా లేఖను సర్క్యులేట్ చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ లేఖ ఎక్కడి నుంచి బయటకు వచ్చిందో దర్యాప్తు చేయాలని డీజీపీని కోరారు. పలువురు మీడియా ప్రతినిధుల పాత్ర కూడా ఉందని ఎమ్మెల్యేలు డీజీపీకి తెలిపారు. లేఖతో పాటు జరుగుతున్న పరిణామాలపై కీలక సమాచారాన్ని ఎమ్మెల్యేలు డీజీపీకి అందించారు. కాగా డీజీపీని కలిసిన వారిలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు అంబటి రాంబాబు, జోగి రమేష్, కైలే అనిల్ కుమార్, పార్థసారథి, మల్లాది విష్ణు తదితరులు ఉన్నారు.

## కరోనా వ్యాధిపట్ల అప్రమత్తంగా ఉండండి

- వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వానికి సహకరించండి
- విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ పిలుపు
- విశాఖ ఎయిర్పోర్ట్‌లో వైద్య, ఆరోగ్య శాఖకు సహకరించి, కరోనా (కోవిడ్-19) నిర్ధారణ పరీక్షలు చేయించుకుని పలువురికి ఆదర్శంగా నిలిచిన వైనం



విశాఖపట్నం: ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా (కోవిడ్ -19) వ్యాధిపట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా వుండాలని విశాఖ యంపీ ఎంవీవీ సత్యనారాయణ పిలుపు నిచ్చారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరై తిరిగి గురువారం విశాఖ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్న ఆయన శరీర ఉష్ణోగ్రత (థెర్మో స్క్రీనింగ్) తనిఖీ చేయించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి హయాంలో కరోనాపై నియంత్రణ సాధించామన్నారు. పూర్తి స్థాయిలో ఈ వ్యాధిని కట్టడిచేయడంలో ప్రతీ ఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ క్రమంలో వైద్య, ఆరోగ్య శాఖకు ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు.

### సౌరశక్తితో కరోనా నియంత్రణ

న్యూఢిల్లీ : కరోనా వైరస్ వ్యాప్తిపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతుంటే కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అశ్విని చౌబే ప్రజలకు అసాధారణ సలహా ఇచ్చారు. కరోనా వైరస్‌ను అధిగమించేందుకు 15 నిమిషాల పాటు ఎండలో కూర్చోవాలని సూచించారు.

## వారం రోజులు శ్రీవారి దర్శనాలు రద్దు

- శ్రీవారి ఆలయం మూసివేయడం లేదు
- టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్



తిరుపతి : కరోనా వైరస్ విజృంభిస్తున్న వేళ.. తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలలో భక్తుల ప్రవేశాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. ఇందుకు సంబంధించి టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి ఆలయం మూసివేయడం లేదని తెలిపారు. భక్తుల ప్రవేశాన్ని తాత్కాలికంగా నిలివేస్తున్నామని చెప్పారు. వారం రోజుల పాటు దర్శనాలు రద్దు చేస్తున్నట్టు వెల్లడించారు. శుక్రవారం నుంచి శ్రీవారికి ఏకాంత సేవలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పద్మావతి అమ్మవారి ఆలయంలోనూ భక్తుల ప్రవేశం నిలిపివేస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుతం వారం రోజుల పాటు ఆంక్షలు అమలవుతాయని వివరించారు. ప్రస్తుతం తిరుమలలో ఉన్న భక్తులకు రాత్రి శ్రీవారి దర్శనం చేయించి తిరుపతికి పంపుతామన్నారు. వారం తర్వాత సమీక్ష నిర్వహించి నిర్ణయాలు ప్రకటిస్తామని అన్నారు. టీటీడీ నిర్ణయాలకు భక్తులు సహకరించాలని కోరారు. టీటీడీ ప్రతిరోజు కరోనా పరిస్థితిపై సమీక్ష చేస్తుందని గుర్తుచేశారు. టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాసంస్థలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్టు చెప్పారు.

## మత్స్యకార్ల జీవన ప్రమాణం పెంచేందుకు చర్యలు

- కొత్తగా 9 చోట్ల ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం
- రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

అమరావతి: మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచేందుకు కీలక చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా మత్స్యకారుల కోసం అత్యాధునిక పద్ధతులను తీసుకురావాలని తెలిపారు. రాష్ట్రంలోని ఫిషింగ్ హార్బర్లు, పోర్టులు, విమానాశ్రయాలపై సీఎం జగన్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎం జగన్ మాట్లాడుతూ.. మత్స్యకారుల ప్రధాన వృత్తి వేట, దాని కోసం మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఫిషింగ్ హార్బర్లను పూర్తి చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి తెలిపారు. కొత్తగా 9 చోట్ల రెండు విడతల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం జరుగుతుందన్నారు. దాదాపు రూ. 2,901.61 కోట్లతో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేస్తామని ఆయన తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడ, క ృష్ణా జిల్లా మచిలీపట్నం, గుంటూరు జిల్లా నిజాంపట్నంలో ఫేజ్ హార్బర్, నెల్లూరు జిల్లా జువ్వల దిన్నెలో మొదటి విడత కింద రూ.1,304 కోట్లతో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేస్తామని సీఎం వైఎస్ జగన్ చెప్పారు. అదేవిధంగా రెండో విడత కింద రూ. 1597.61 కోట్లతో మరో ఐదు చోట్ల హార్బర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

ప్రకాశం జిల్లా వాడ్రేవు, కొత్తపట్నం, శ్రీకాకుళం జిల్లా బూదగట్ల పాలెం, ఎడ్డువాని పాలెం, విశాఖ జిల్లాలో ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ కోసం ఈ డబ్బును ఉపయోగిస్తూ.. మొత్తంగా 9 చోట్ల ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపడతామని సీఎం జగన్ తెలిపారు. బోగాపురం ఎయిర్‌పోర్టుకు సంబంధించి మిగిలి ఉన్న భూసేకరణ సహా అన్ని ప్రక్రియలు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## అంబులెన్స్ కొనుగోలుకు ఎన్టీపీసీ 1.25 కోట్లు విడుదల

### కలెక్టర్ వినయ్‌చంద్‌కు చెక్కు అందజేత



విశాఖ సిటీ: ఎన్టిపిసి సింహాద్రిలో గల సిఎస్ఆర్ కార్యక్రమాల్లో బాగంగా 2019 -20 సంవత్సరం 1.25 కోట్ల రూపాయలు అంబులెన్సులు కొనడానికి విడుదల చేశామనీ ఎన్టీపిసి సిజిఎమ్ వి సుదర్శన్ బాబు తెలిపారు. దీనికి సంబంధించిన చెక్కును సిజిఎమ్ సుదర్శన బాబు చేతుల మీదుగా కలెక్టర్ వినయ్ చంద్‌కు అందజేశారు.

అంతేకాకుండా రెండు కోట్లు రూపాయాలను కెజిహెచ్‌లో మెడికల్ ఎక్విప్‌మెంట్ మరియు బిల్డింగులు కొరకు వెచ్చించామనీ అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి అర్జున, ఆంధ్ర యూనివర్సిటీ కాలేజ్ మెడికల్ ప్రొఫెసర్ పి వి సుధాకర్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె బి ఎస్ ప్రసాద్, జి యమ్ డి టి ఇండస్ట్రియల్ సెంటర్ రామలింగ రాజు, ఎన్టీపిసి పిఆర్వో మల్లయ్య తదితర్లు పాల్గొన్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com